

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 113 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 21, మార్చి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# ఆంధ్ర అసెంబ్లీ.. ఆదర్శంగా నిలిచింది

## ఎస్సీ వర్గీకరణను ఏకగ్రీవంగా తీర్మానించింది

ఆంధ్ర అసెంబ్లీలో హోరెత్తిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పేరు

ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి గౌరవమిచ్చిన కూటమి ప్రభుత్వం

ఏబీసీ వర్గీకరణను ఐకమత్యంగా ఆమోదించారు

వర్గీకరణ అమలులో పరిపాలన అనుభవాన్ని కనపరిచిన కూటమి ప్రభుత్వం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ ఫలాలు విస్తరిస్తున్నాయి

అధునాతన పద్ధతిలో వర్గీకరణను పూర్తి చేసిన ఆంధ్ర ప్రభుత్వం

ఎస్సీ వర్గీకరణతో ఎస్సీ వర్గాలకు లబ్ధి చేకూరాలనుంది

డాక్టర్ బరిగెల శివ



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



ఆంధ్రప్రదేశ్ (జై భీమ్ డెస్క్)

ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడం వల్ల ప్రభుత్వాలకు గౌరవం పెరుగుతుందని డాక్టర్ బరిగెల శివ వ్యాఖ్యానించారు. తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ ఏబిసి వర్గీకరణ చివరి దశకు చేరువై చట్టబద్ధతకు రూపకల్పన జరుగుతుండగా ఇటు తెలంగాణ ప్రభుత్వం అటు ఆంధ్రప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు సయోధ్యంగా ఆమోదించి అమలు పరచడాన్ని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పేరు మోసిన పెత్తందారులు, రాజకీయ పలుకుబడిదారులు, ఏకంగా సుప్రీంకోర్టు ధర్మాసన తీర్పును అడ్డుకోవాలనే తీవ్ర ప్రయత్నాలు చేశారన్నారు. భారతదేశ స్థాయిలో ఉద్యమ స్ఫూర్తిని కనపరిచిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అనగారిణ వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసుకునే పోరాటాన్ని చేశారన్నారు. వందలసార్లు అవమానానికి గురైనప్పటికి తన ఆశయ లక్ష్యాన్ని మాత్రం వదిలిపెట్టకుండా దృఢసంకల్పంతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు తీసుకెళ్లగలిగినాడన్నారు గురువారం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో

- మిగతా 2లో..



# ఎస్సీ ఉపకులాలకు సమన్యాయం కోసమే వర్గీకరణ

మాట నిలబెట్టుకుంటున్నాం...30 ఏళ్ల నిరీక్షణను నిజం చేశాం

వర్గీకరణపై అపోహలు అవసరం లేదు,ఏ ఒక్కరికీ నష్టం జరగదు

ప్రస్తుతం 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రం యూనిట్‌గా వర్గీకరణ

2026 జనాభా గణన తర్వాత జిల్లా యూనిట్‌గా వర్గీకరణ అమలు

ఎస్సీల హక్కులు,గౌరవాన్ని కాపాడటానికి మొదటి నుంచి కట్టుబడి పని చేశాం

అంటరానితనంపై అప్పట్లోనే జస్టిస్ పున్నయ్య కమిషన్ వేశాం

42 సిఫారసులు ఆమోదించి, 25 జీవోలు తీసుకొచ్చాం

శాసనసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ఎస్సీలపై వివక్ష అంశాన్ని ప్రస్తావించి సభలో ఉద్వేగానికి గురైన సీఎం

# బిల్డ్‌నౌ పోర్టల్‌ను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

గత పదేళ్ల కాలంలో బాధ్యత లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఉత్పన్నమైన సమస్యలను తమ ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. సంక్షేమం, అభివృద్ధితో పాటు పారదర్శకమైన తెలంగాణ మోడల్ పరిపాలన అందించడం తమ ధ్యేయమని స్పష్టం చేశారు. భవన నిర్మాణాలు, లే అవుట్ల అనుమతుల మంజూరులో పూర్తి ఆన్‌లైన్‌లో సత్వర సేవలను అందించే విధంగా మున్సిపల్ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన బిల్డ్‌నౌ పోర్టల్‌ను రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. తర్వాత నగరంలో ఇంటి నిర్మాణం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ముగ్గురికి ఈ సందర్భంగా అనుమతి పత్రాలను అందించడం ద్వారా బిల్డ్‌నౌ సేవలకు శ్రీకారం చుట్టారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పూర్తి పారదర్శకంగా సమాజంలో పెద్ద చిన్న అన్న తారతమ్యం లేకుండా అందరికీ సమాన, సత్వర సేవలు అందించాలన్న లక్ష్యంతో భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతులకు ఆన్‌లైన్ ద్వారా అందించాలన్న ఉద్దేశంతో ఈ పోర్టల్ తీసుకొచ్చినట్టు చెప్పారు. గతంలో మాన్యువల్‌గా జరిగినప్పుడు అనేక అవకతవకలకు, అక్రమాలకు ఆస్కారం ఉండింది. కొందరు పెద్దవాళ్లకు ఆన్‌లైన్ విధానం అమలు చేయడం వల్ల కొంత బాధ ఉండొచ్చు. ఏదైనా ఒక సంస్కరణ తీసుకొచ్చినప్పుడు కచ్చితంగా కొందరికి ఇబ్బంది ఉంటది. ఇప్పుడు పేదోడు, పెద్దోడు అన్న తేడా లేదు. అందరూ పబ్లిక్ డొమైన్‌లో దరఖాస్తు చేసుకోవలసిందే. అనుమతుల కోసం బిల్డ్‌నౌలో అప్‌లోడ్ చేయాల్సింది. పారదర్శకంగా ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ యాప్ తీసుకొచ్చాం అని వివరించారు.




# పద్మశ్రీ మంద కృష్ణ మాదిగతో భేటీ అయిన మడకశిర శాసనసభ్యులు ఎంఎస్ రాజు

ఆంధ్రప్రదేశ్(జై భీమ్ న్యూస్)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ, శాసనమండలి లో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఏక అభిప్రాయంతో తీర్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాదిగ జాతి ఉద్యమ రథసారథి, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారిని వర్గీకరణ విజయోత్సవంలో భాగంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువా బొకతో ఘనంగా సత్కరించడం జరిగింది. నేడు రాష్ట్ర అసెంబ్లీలో మంద కృష్ణ మాదిగ గారి 30 ఏళ్ళ సుదీర్ఘ పోరాటాన్ని గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంద కృష్ణ మాదిగ గారి పోరాట స్ఫూర్తిని, త్యాగాన్ని నిండు అసెంబ్లీ సాక్షిగా మాట్లాడడం యావత్ మాదిగ జాతి గుర్తింపు,గౌరవం మరింతగా పెరిగినట్లు ఎంఎస్ రాజు తో చర్చించారు. మందకృష్ణ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్త స్థాయి నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి, నాయకత్వంలో పనిచేయడం ఎంతో అదృష్టంగా ఎంఎస్ రాజు భావించారు. మంద కృష్ణ అన్న పోరాట స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలతో ఏమ్మెల్యే స్థాయికి ఎదిగినట్లు చర్చించారు. ఎంఆర్పీఎస్ నాయకత్వం నుండి ఎదిగి ఈరోజు నారా చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులతో శాసన సభ్యుడిగా చారిత్రాతకమైన వర్గీకరణ తీర్మానంలో భాగస్వామిగా ఉండటం ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ జరిగే సందర్భంలో మాది జాతి చిరకాల ఆకాంక్ష నెరవేరుతున్నందుకు పడిన అవమానాలు, కష్టాలు,దుఃఖం,ఆవేదన గుర్తుకు వచ్చినట్లు అన్న గారితో పంచుకున్నారు. అన్నగారితో విజయోత్సవ ఆత్మీయ ఆలింగనం, అన్నగారిని సన్మానించడం ఎంతో గర్వంగా ఉన్నట్లు తెలియజేశారు. 30 ఏళ్ల తర్వాత చివరకు న్యాయం, ధర్మం ,సత్యం, గెలవడం ఎమ్మార్పీఎస్ పోరాటం సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు.



# ఆంధ్ర అసెంబ్లీ ఆదర్శంగా నిలిచింది

మొదటి పేజీ తరువాయి

ఎస్సీ వర్గీకరణ బిల్లును సీఎం నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం కొణిదెల. పవన్ కళ్యాణ్ ఐకమత్యంగా ప్రతిపాదించి ఆమోదించడం రాజకీయ అనుభవంతో కూడిన మనస్తత్వాన్ని ప్రదర్శించినట్లుగా భావించాలన్నారు. పరిపాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అత్యంత అనుభవం కలిగిన నాయకుడిగా పేరు సంపాదించుకోగా...మనస్తత్వంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దేశవ్యాప్తంగా తన మార్కును చూపిస్తున్నారన్నారు. ఏలాంటి తారతమ్య భేదాలు లేకుండా, విద్వేషాలు రెచ్చగొట్టబడకుండా సామరస్యంగా, ఏకగ్రీవంగా ఎస్సీ వర్గీకరణ అమలు కావడం పట్ల పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ,జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజావిశ్వాసాన్ని బలపరుచుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చూపించిన గొప్పతనాన్ని దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మంచి చేయాలనే క్రమంలో ఎన్ని ఒత్తిళ్లు ఎన్ని అడ్డంకులు ఎన్ని అవరోధాలు సంభవించినప్పటికిని అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేయడంలో రాజకీయ అనుభవం ఎంతో దోహదపడగలదని విశ్వాసం ప్రకటించారు. వరంగల్లులో పుట్టిన ఉద్యమ వీరుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అదే వరంగల్లులో పుట్టిన జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ ఎస్సీ వర్గీకరణ అమలు కోసం నిరంతర పోరాటాలు చేశారు. అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పును గౌరవిస్తున్న ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణను అమలుపరుస్తుండడం పట్ల న్యాయస్థానంపై ప్రభుత్వాలు కనపరుస్తున్న గౌరవానికి గాను ప్రజలు ప్రభుత్వాలపై విశ్వాసం పెంచుకుంటున్నారన్నారు. న్యాయపరంగా అభివృద్ధి చెందాల్సిన నిరుపేద కుటుంబాలు వెనుకబడి పోవడాన్ని మనస్ఫూర్తిగా అంగీకరించిన సుప్రీంకోర్టు ధర్మాసనం మేము సైతం పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపగలమని అద్భుతమైన తీర్పును వెలువరించారన్నారు. సుప్రీంకోర్టు ధర్మాసనం ఏడుగురు సభ్యులతో కూడిన తీర్పును ఇవ్వకపోతే నేడు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపలేకపోయేవన్నారు.ఎస్సీ వర్గీకరణను ఆమోదించడం ద్వారా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు వాళ్ల....వాళ్ల.... బాధ్యతను నెరవేర్చాయన్నారు. వెనుకబడిన వర్గాలు అభివృద్ధి చెందితేనే ఆయా ప్రభుత్వాలు సస్యశ్యామలమైన పరిపాలనను అందిస్తున్నారని భావించగలమన్నారు.ప్రభుత్వాల పేరుకు.... ప్రభుత్వాల గౌరవానికి.... దీటుగా ఎస్సీ కుల వర్గీకరణను అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగే విధంగా ఆమోదించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత



విశ్వాసనీయతను అత్యంత నిజాయితీని అత్యంత పారదర్శకతను పాటించిందని వివరించారు. పద్మశ్రీ మందకృష్ణ లాంటి ఉద్యమ నేతకు దేశవ్యాప్తంగా గౌరవం పెరుగుతుందన్నారు. కేవలం అగ్రవర్ణాలు మాత్రమే పేర్లను గొప్పగా ప్రస్తావించుకునే నాటి దినాల్లో సరిగ్గా 1994లో మాదిగ అనే పేరును తెరమీదకు తీసుకువచ్చి డబ్బు దండోరాను ఉద్యమ దండోరాగా మరిచి.... ఉద్యమ దండోరాను మేధావి దండోరాగా అమర్చి.... మేధావి దండోరాను స్ఫూర్తి దండోరాగా కొనసాగించి నేడు భారతదేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు అసెంబ్లీలలో పద్మశ్రీ మందకృష్ణ పేరును మారుమోగే విధంగా ప్రస్తావిస్తుండడం నిజాయితీ గలిగిన ఉద్యమానికి దక్కే గౌరవమన్నారు. 2014 నుండి ప్రత్యక్ష ఉద్యమపోరులో పాల్గొంటూ తన కథనాలతో ప్రభుత్వాలను ప్రజాస్వామ్యాన్ని అయత్తపరుస్తూ ఆలోచనయుక్తుల్ని చేయగలిగిన డాక్టర్ బరిగెల శివ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనపై ఎంత అయితే మక్కువ చూపారో అంతే స్థాయిలో ఎస్సీ వర్గీకరణ కోసం నిజాయితీగా నిలబడి ఉద్యమ తీవ్రతను పెంచడమే కాకుండా న్యాయ నిపుణులను, రాజకీయ అనుభవదారులను, అధికారులను న్యాయవాదులను సమన్వయ పరచడంలో ప్రధాన పాత్ర పోషించి ఎస్సీ వర్గీకరణ నెరవేర్పులో తన బాధ్యతను కనపరిచారు. ఆయా రాష్ట్రాల్లో అమలు అవుతున్న ఎస్సీ వర్గీకరణ చివరి దశ రూపాంతరాలు బడుగు బలహీన వర్గాల



జీవితాలలో కొండంత మేలును చేస్తున్నాయన్నారు.

**రిజర్వేషన్ల ఫలాలతో ఎస్సీ జాతులకు మేలు**

ఆదరించిన ప్రభుత్వాలకు అండగా నిలుస్తాం

సామాజిక న్యాయానికి సమ న్యాయం చేశారు మీ మేలు మర్చిపోలేము

వర్గీకరణ రిజర్వేషన్ల హక్కులు అమల్లో ఆదర్శంగా నిలవాలి

ఆంధ్ర అసెంబ్లీ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేసిన జై భీమ్ చైర్మన్

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఏకగ్రీవ ఆమోదం

ఆంధ్రప్రదేశ్ ఎస్సీ వర్గీకరణ ఏబీసీ రిజర్వేషన్ల శాత్రాల అమలను వెల్లడించిన ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందించాల్సిందేనని జై భీమ్ సంస్థ చైర్మన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్ల తన అభిమానాన్ని బలపరిచారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సభలో కూటమి ప్రభుత్వం అమలుపరిచిన ఎస్సీ ఏబిసి వర్గీకరణ వివరాలను తెలియజేశారు.

1.గ్రూప్ ఎ (రెల్లి, సబ్ క్యాస్ట్) 1శాతం.

2.గ్రూపు బి (మాదిగ, సబ్ క్యాస్ట్) 6.5శాతం

3.గ్రూప్ సి (మాల, సబ్ క్యాస్ట్) 7.5శాతం.

1.)మొదటి 100 రోస్టర్ పాయింట్స్‌లో గ్రూప్ ఏ వారికి 1శాతం, గ్రూప్ బి వారికి 6శాతం, గ్రూప్ సి వారికీ 8శాతం వస్తుంది

2.)రెండవ 100 రోస్టర్ పాయింట్స్ లో గ్రూప్ ఏ వారికీ 1శాతం గ్రూప్ బి వారికీ 7శాతం, గ్రూప్ సి వారికి 7శాతం వర్తిస్తుందని తెలిపారు.

# ఎస్సీ ఉపకులాలకు సమన్యాయం కోసమే వర్గీకరణ





**మాట నిలబెట్టుకుంటున్నాం...30 ఏళ్ల నిరీక్షణను నిజం చేశాం**

**వర్గీకరణపై అపోహలు అవసరం లేదు,ఏ ఒక్కరికీ నష్టం జరగదు**

**ప్రస్తుతం 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రం యూనిట్‌గా వర్గీకరణ**

**2026 జనాభా గణన తర్వాత జిల్లా యూనిట్‌గా వర్గీకరణ అమలు**

**ఎస్సీల హక్కులు,గౌరవాన్ని కాపాడటానికి మొదటి నుంచి కట్టుబడి పని చేశాం**

**అంటరానితనంపై అప్పట్లోనే జస్టిస్ పున్నయ్య కమిషన్ వేశాం**

**42 సిఫారసులు ఆమోదించి, 25 జీవోలు తీసుకొచ్చాం**

**శాసనసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**ఎస్సీలపై వివక్ష అంశాన్ని ప్రస్తావించి సభలో ఉద్వేగానికి గురైన సీఎం**

**అమరావతి(జై భీమ్ న్యూస్)**

ఎస్సీ వర్గీకరణపై ఎన్నికల సమయంలో చెప్పినట్లుగానే ఆ మాటను నిలబెట్టుకున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.ఎస్సీ ఉపకులాల్లో సమన్యాయం కోసం సుప్రీంకోర్టు తీర్పు మేరకు వర్గీకరణ చేశామని తెలిపారు. 1995లో తాను మొదట ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు సుధీర్ఘ కాలం పాటు సాగిన వర్గీకరణ అంశం మళ్లీ తన హయాంలోనే సాకారం చేయడం సంతృప్తిని ఇచ్చిందని అన్నారు.ఎస్సీ వర్గీకరణపై శాసనసభలో గురువారం సీఎం ప్రసంగించారు. 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన రాష్ట్రం యూనిట్ గా అమలు చేయాలని నిర్ణయించామని, 2026 జనాభా గణన తర్వాత వర్గీకరణను జిల్లా యూనిట్‌గా అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తామని విరించారు. బడుగు, బలహీన వర్గాలను సామాజికంగా,ఆర్థికంగా, రాజకీయంగా పైకి తీసుకువచ్చేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. బుడగ జంగాలను కూడా ఎస్సీల్లో చేర్చాలని అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని కేంద్రానికి పంపుతామని సీఎం చంద్రబాబు తెలిపారు.

**మాదిగ దండోరా పేరుతో మందకృష్ణ పోరాడారు..**

స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా అసమానతలపై పోరాడాల్సి రావడం బాధాకరం. నేటికీ కొందరు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారు. మాదిగలకు అన్యాయం జరిగిందని, మాదిగ పేరు చెప్పేందుకు కూడా కొందరు వెనకాడుతున్నారనే ఉద్దేశంతో మాదిగ దండోరా అనే ఆర్గనైజేషన్ పెట్టి మందకృష్ణ పెద్ద ఉద్యమం చేశారు. నేను వారి సమస్యలను ప్రత్యక్షంగా చూశాను. వారు డిమాండ్లు సమంజసమని భావించి 10.09.1996లో జస్టిస్ రామచంద్రరావు కమిషన్ వేశాం. ఈ కమిషన్ రాష్ట్రమంతా తిరిగి అధ్యయనం చేసి 28.05.1997న నివేదిక ఇచ్చింది. సమాజంలో అసమానతలు తొలగి, పేదరికం లేని సమాజం లక్ష్యంగా 1997, జూన్ 6న ఎస్సీ రిజర్వేషన్లను ఏ,బీ,సీ,డీలుగా వర్గీకరిస్తూ ఉత్వర్తులు ఇచ్చాం. నవంబర్ 30, 1999న నాటి రాష్ట్రపతి కేఆర్ నారాయణన్ ఆమోదంతో వర్గీకరణ అమల్లోకి వచ్చింది. దీంతో మాదిగలు, ఉప కులాలకు 22 వేలకు పైగా ఉద్యోగాలు వచ్చాయి. అయితే వర్గీకరణ అంశం కోర్టుకు వెళ్లడంతో వర్గీకరణ చేసే అధికారం ఒక్క పార్లమెంటుకే ఉందని 2004, నవబంర్ 5న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ క్రమంలో నాటి కేంద్ర ప్రభుత్వం వేసిన ఉషా మెహ్రా కమిషన్ వర్గీకరణ అమలైన 2000-2004 మధ్య మంచి ఫలితాలు వచ్చాయని స్పష్టం చేసింది. ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణకు అనుకూలంగా గతేడాది ఆగస్టులో సుప్రీం తీర్పు ఇచ్చింది. జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యులతో కూడి ధర్మాసనం తీర్పును వెలువరించింది.

**నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నా..**

30 ఏళ్ల క్రితం ఎస్సీ వర్గీకరణకు నేను కమిటీ వేశాను. నాటి నుంచి వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చేంత వరకూ ఈ సుధీర్ఘ ప్రయాణంలో నేను భాగస్వామిని కావడం అరుదైన అవకాశంగా, నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. సామాజిక న్యాయం కోసం నేను చేసిన ఆలోచన సబబు అని అత్యున్నత న్యాయస్థానం తీర్పు ద్వారా స్పష్టమైంది. ఎన్టీఆర్ సామాజిక న్యాయం కోసం అనునిత్యం తపించారు. దేశంలోనే మొదటిసారిగా ఎస్సీ, ఎస్టీలకు శాశ్వత గృహాలు నిర్మించిన వ్యక్తి ఎన్టీఆర్. దేశంలో మొదటిసారిగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుకునేందుకు సోషల్ వెల్ఫేర్ స్కూలు పెట్టింది కూడా ఎన్టీఆరే. నాడు ముఖ్యమంత్రిగా ఎస్సీల పట్ల వివక్షను నేను స్వయంగా చూశాను. ఆ రోజుల్లో తెలంగాణలో అయితే బాన్చత్ నీ కాళ్లు మొక్కుతా అనేవారు. అంటరానితనాన్ని రూపుమాపేందుకు నాకు చాలా సమయం పట్టింది. ఆనాడు బోర్లు, బావుల దగ్గర నీరు తీసుకునేందుకు ఎస్సీలను రానిచ్చేవారు కాదు. వారు చెప్పులు లేకుండా ఊర్లో తిరగాలి. టీ స్టాల్ దగ్గర గ్లాస్ లు వేరే పెట్టేవారు. ఇవన్నీ చూశాక నేను జస్టిస్ పున్నయ్య కమిషన్ వేయగా బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చిత్తశుద్ధితో పనిచేశారు. రాష్ట్రంలో కుల వివక్ష ఉండకూడదనే ఉద్దేశంతో 25 మెమోలు, జీవోలు ఇచ్చాను.

**మిశ్రా నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ వేశాం..**

ఎస్సీ వర్గీకరణపై 15.11.2024లో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాతో ఏక సభ్య కమిషన్ వేశాం. వారు 13 ఉమ్మడి జిల్లాల్లో తిరిగి ప్రజల అభిప్రాయాలు తీసుకున్నారు. 10.03.2025న సమగ్ర నివేదిక ఇచ్చారు. 59 ఉపకులాలను 3 కేటగిరీలుగా విభజించి రిజర్వేషన్లు కేటాయించారు.

గ్రూప్ 1 అత్యంత వెనుకబడింది

గ్రూప్ 2 వెనుకబడింది

గ్రూప్ 3 సాపేక్షంగా తక్కువ వెనుకబడింది

1. గ్రూప్ 1 అత్యంత వెనుకబడిన కేటగిరి -రెల్లి ఉప కులాలకు -1.0%

2. గ్రూప్ 2 వెనుకబడిన కేటగిరీ - మాదిగ ఉపకులాలకు - 6.5%

3. గ్రూప్ 3 సాపేక్షంగా వెనుకబడిన కేటగిరి -మాల ఉప కులాలకు - 7.5%

రోస్టర్ విధానం ప్రకారం మొదట 100 పోస్టులు వస్తే 8 పోస్టులు మాల సామాజిక వర్గానికి వస్తాయి. మాదిగ సామాజిక వర్గానికి 6 శాతం, రెల్లి సామాజిక వర్గానికి ఒక శాతం వస్తాయి. మూడు కలిపితే 15 శాతమవుతుంది. 200 పోస్టులు వస్తే మాల సామాజికి వర్గానికి 15 , మాదిగ సామాజిక వర్గానికి 13 , రెల్లికి 2 పర్సంటేజ్ వస్తుంది. తద్వారా రోస్టర్‌లో అందరికీ న్యాయం జరుగుతుంది.

**కుల వివక్షపై యుద్ధం చేశాం..**

టీడీపీ ఆవిర్భావం నుంచి కుల వివక్షతపై యుద్ధం చేసింది. గిరిజన భూములు గిరిజనులకే చెందాలని చట్టాన్ని తెచ్చి అమలు చేశాం. 694 జీవో ప్రకారం జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ఎస్సీ, ఎస్టీల సమస్య పరిష్కార కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశాం. అధికారులంతా వారానికోసారి గ్రామానికి వెళ్లేలా ఆదేశాలిచ్చాం. కుల వివక్ష చూపే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టేందుకు ఆదేశాలు ఇచ్చాం. దేవాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో అంటరానితనం నిర్మూలనకు చర్యలు తీసుకున్నాం. అంటరానితనంపై పోరాడే వారికి జిల్లాస్థాయిలో 5 మందికి రూ.10 వేల నగదుతో అవార్డులు , రాష్ట్రస్థాయిలో రూ.25 వేల నగదుతో ప్రోత్సాహకాలు అందించాం. ఎస్సీ మహిళలపై అత్యాచారాలు జరిగితే కలెక్టర్, ఎస్పీలు 24 గంటల్లో వెళ్లి చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇచ్చాం. ఎస్సీ అట్రాసిటీస్‌పై ప్రత్యేక కోర్టులు పెట్టాం. ప్రభుత్వ వ్యయంతో న్యాయవాదులను నియమించాం. సామాజిక సమానత్వంపై క్యాంపులు పెట్టి చైతన్యం తెచ్చాం. రాష్ట్ర స్థాయిలో నోడల్ ఆఫీసర్‌ని నియమించాం. ప్రతి నెలా 30వ తేదీన ప్రతి గ్రామంలో పౌరహక్కుల ఉత్సవాలు జరిపాం.

**సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాం..**

మొదటిసారిగా దళితుణ్ణి లోక్ సభ స్పీకర్ ని చేసిన ఘనత తెలుగుదేశానిదే. ఎస్సీ బిడ్డ బాలయోగి స్పీకర్ గా బ్రహ్మాండంగా రాణించి దేశాన్ని మెప్పించాడు. 1999లో దళిత మహిళ ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్ ని చేసిన ఘనత కూడా తెలుగుదేశానికే దక్కింది. కాకి మాధవరావును చీఫ్ సెక్రటరీ గా నియమించాం. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ అధ్యక్షునిగా ఉన్నప్పుడే బి.ఆర్. అంబేద్కర్ కి భారతరత్న వచ్చింది. ఎన్డీఏ ప్రభుత్వంలోనే అంబేద్కర్ ఫోటో పార్లమెంటులో పెట్టారు. నేను యునైటడ్ ఫ్రంట్ కన్వీనర్ గా ఉన్నప్పుడు ఎస్సీ వర్గానికి చెందిన కే. ఎల్ .నారాయణన్ రాష్ట్రపతిని చేశాం. నాటి ప్రధాని వాజ్ పేయి సహకారంతో అబ్దుల్ కలామ్ ని రాష్ట్రపతిని చేయడంలోనూ టీడీపీ పాత్ర ఉన్నందుకు గర్వంగా ఉంది. షెడ్యూల్ కులానికి చెందిన రామ్ నాథ్ కోవింద్, గిరిజన మహిళ ముర్మును ప్రధాని మోదీ రాష్ట్రపతులుగా నిలబెట్టారు. వీటన్నింటిలో నేనూ భాగస్వామిని అయినందుకు సంతోషంగా ఉంది. అందరికీ సామాజిక న్యాయం చేసేందుకు ఎన్డీఏ కూటమి కట్టుబడి ఉంది.

**గత ప్రభుత్వం అన్యాయం చేసింది..**

గత ప్రభుత్వం ఐదేళ్లలో వెనుకబడిన కులాలకు ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదు. వారి సంక్షేమం పట్టించుకోలేదు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్డీఏ ప్రభుత్వం ఎస్సీల కోసం రూ.804 కోట్ల ఔట్‌లేతో రూ.240 కోట్ల ప్రభుత్వ గ్రాంట్ తో ఆదుకుంది. ఎస్సీ, ఎస్టీలకు 2014 -19 మధ్య సబ్ ప్లాన్ నిధులు అందించాం. మాల, మాదిక సామాజిక వర్గాలకు జనాభా దామాషా ప్రకారం ఆర్థిక వనరులు కేటాయించాం. మేము చేసిన ఎస్సీ వర్గీకరణ వల్ల 22 వేల మందికి లబ్ధి చేకూరింది. గత పాలకులు నేషనల్ ఫైనాన్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ నుంచి ఒక్క రూపాయి తేకపోగా పోతూ పోతూ బకాయిలు పెట్టిపోయారు.

**పేదరికం లేని సమాజమే నా లక్ష్యం..**

20 ఇళ్లు మాత్రమే ఉన్న మారుమూల గ్రామంలో నేను పుట్టాను. మా ఊరికి అప్పట్లో సరైన రోడ్డు కూడా లేదు. రోడ్డు వేయించేందుకు ఇంటికో ఎడ్లబండి కట్టి మట్టి తోలేవాళ్లం. రోజుకు ఒకసారి ఊరికి బస్ వచ్చేది. నేను విద్యార్థి దశ నుంచి పోరాటాల్లో ఉన్నాను. అంచెలంచెలుగా ఎదిగాను. ఢిల్లీలో బిల్ గేట్స్ తో మాట్లాడినప్పుడు...30 ఏళ్ల క్రితం నాటి సంగతులు ఆయన గుర్తు చేస్తే చాలా సంతోషం అనిపించింది. రాష్ట్రంలో పేదరికం ఉండకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్న నాకు ప్రధాని మోదీ, పవన్ కల్యాణ్ సహకరిస్తున్నారు. ఒకప్పుడు పీ3 తెచ్చి సంపద సృష్టించి పేదలను ఆదుకున్నాం. ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాం. ఈ నెల ఉగాది నాడు పీ4 తెస్తున్నాం. సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న 10శాతం మంది పేదరికంలో అట్టడుగు స్థాయిలో ఉన్న 20 శాతం మందికి చేయూతనివ్వడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. తూర్పు కాపులకు కుల సర్టిఫికెట్ ఇచ్చే అంశంపైనా కసరత్తు చేస్తాం. సమాజంలో అన్ని వర్గాలకు సామాజిక న్యాయం చేయడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు

# ఎస్సీ వర్గీకరణ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 31 సంవత్సరాలు సంకల్పబలంతో రాజీలేని పోరాటం

**వలనే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందింది**
**ఎంఎస్పి హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్ :

సికింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక డివిజన్ లో కుమార్ షాన్ మాదిగ మరియు వీరబాబు మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడాన్ని స్వాగతిస్తూ శాంతినగర్ చౌరస్తా , ఇసుక బాయ్ చౌరస్తా, లాలాపేట్ చౌరస్తా, తార్నాక చౌరస్తా,బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం తారక చౌరస్తాలో మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. బాణ సంచాలు కాల్చి మిఠాయిలు పంచుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎస్పి హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ మరియు తార్నాక డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ గీత దయాకర్ మాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా రావడానికి కేంద్ర ప్రభుత్వం తరుపున అఫిడవిట్ దాఖలు చేసి సహకరించిన నరేంద్ర మోడీ,కిషన్ రెడ్డి కి ధన్యవాదాలు. తెలియజేస్తూ ఎస్సీ వర్గీకరణ చట్టం ఏకగ్రీవంగా ఆమోదం పొందడానికి సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు వివిధ సంఘాలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మాదిగ అమరవీరుల త్యాగాలు ఉద్యమం లక్ష్యం వైపు సాగేలా నడిపించాయని మాదిగ అమరులకు జోహార్లు తెలియజేస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి డప్పుల దరువుతో బాణాసంచాలు కాల్చి మిఠాయిలు పంచుతూ వర్గీకరణ విజయోత్సవ ప్రదర్శనలు తార్నాక డివిజన్ శాంతినగర్ చౌరస్తా,ఇసుక బాయ్ చౌరస్తా, లాలాపేట్ చౌరస్తా ,తార్నాక చూరస్తా లో నిర్వహించడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలోతార్నాక స్థానిక నాయకులు, ప్రభాకర్ మాదిగ ,జనం యాదగిరి మాదిగ ,బిక్షపతి మాదిగ,







స్వామి మాదిగ ,కిరణ్ మాదిగ ,అశోక్ మాదిగ, విజయ్ మాదిగ ,కుమార్ మాదిగ ,రమేష్ మాదిగ ,సౌలు మాదిగ ,సుధాకర్ మాదిగ ,గౌతం మాదిగ, గిరి మాదిగ, అనసూయమ్మ మాదిగ, తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహిళా సాధికారతకు ప్రభుత్వ కృషి

**రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ**
**దేశాయి పేటలో ప్రభుత్వ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ను ప్రారంభించిన మంత్రి....**
**9462 స్వయం సహాయక బృందాలకు 20 కోట్ల 84 లక్షల 73 వేల బ్యాంక్ లింకేజీ చెక్ అందజేత...**
**వరంగల్ ఖిలా వరంగల్ మండలాల సంబంధిత ప్రజలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ...**

వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్

మహిళా సాధికారత కు ప్రభుత్వ కృషి చేస్తుందని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధి దేశాయిపేటలో దుర్గాబాయి మహిళ శిశు వికాస కేంద్రం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ను గురువారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ఆవరణలో జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక పురోభివృద్ధికి అనేక రకాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను తీసుకురావడం జరిగిందని మహిళలు స్వ శక్తిగా ఎదగాలని మహిళలకు 33% రిజర్వేషన్లు కేటాయించడం ద్వారా రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెంచవచ్చునని ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లో మహిళలకు 40% కేటాయింపులు చేశారని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. మహిళలకు ఇప్పటికే ఫ్రీ బస్సు సౌకర్యం 200 యూనిట్ లలోపు ఉచిత విద్యుత్ రూ.500 లకే సిలెండర్ అందించడంతో పాటు ఆర్టీసీ బస్సుల నిర్వహణను సోలార్ యూనిట్ ల కేటాయింపు మహిళా సంఘాలకే అప్పగించడం జరిగిందని దేశం లోనే తొలిసారిగా కుల గణనను శాస్త్రీయ బద్దంగా నిర్వహించడం జరిగిందని ఎస్సీ వర్గీకరణ చేయడం గొప్ప విషయం అని యువతకు చేయూతను అందించడానికి 6 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు 4 లక్షల చొప్పున అందజేసి స్వయం ఉపాధికి కృషి చేస్తున్నామని హైదరాబాద్ తర్వాత రెండవ పెద్ద నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ద్వారా శిక్షణను అందజేసి ఉపాధి అందజేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణను అందించడానికి మగ్గం వర్క్ బ్యూటీషియన్ టైలరింగ్ కోర్సులలో పాటు నర్సింగ్ యందు శిక్షణను అందజేయడానికి మంత్రి ప్రత్యేక చూపారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందులో మహిళ శక్తి ద్వారా క్యాంటీన్లను ఏర్పాటు చేశారని మహిళల స్వయం ఉపాధి కోసం పెట్రోల్ పంపుల నిర్వహణతో పాటు ఎంటర్ ప్రినర్లులుగా ఎదగడానికి మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. వర్ధన్న పేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు మాట్లాడుతూ మహిళలలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వ కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయని ఇట్టి పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఉన్నతంగా ఎదుగుతారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం నర్సింగ్ యందు శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినులకు మంత్రి చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. ఖిలా వరంగల్ మండలం కు చెందిన 83 మందికి షాదీ ముబారక్ 140 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను వరంగల్ మండలం కు చెందిన 101 మందికి షాదీ ముబారక్ 163 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను మొత్తం గా రూ. 4 కోట్ల 87 లక్షల 56 వేల 492 చెక్కులను మంత్రి అందజేశారు. వరంగల్ జిల్లాకు చెందిన 9462 స్వయం సహాయక బృందాలకు 20 కోట్ల 84 లక్షల 73 వేల బ్యాంక్ లింకేజీ చెక్ ను మంత్రి స్వయం సహాయక సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి కార్పొరేటర్లు కావేటి కవిత, సురేష్ జోషి, పోశాల పద్మ, భోగి సువర్ణ, చితాకుల అనిల్, బస్వరాజు కుమార స్వామి, బైరబోయిన ఉమ, డిఆర్ డిఓ కౌసల్య, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్లు ఇక్బాల్, బండి నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.





# భద్రకాళి చెరువు పూడికతీత పనులను మరింత వేగవంతం చేయాలి

**పూడికతీత పనులను పరిశీలించిన రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్

వచ్చే వానకాలం సీజన్ రాకకు ముందుగానే భద్రకాళి చెరువు పూడికతీత పనులు పూర్తి కావాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం భద్రకాళి చెరువు పూడికతీత పనులను వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె అర్.నాగరాజు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు పూడికతీత పనుల వివరాలను కలెక్టర్, అధికారులు మంత్రికి వివరించారు. ప్రతిరోజు చెరువు పూడికతీత పనులు కొనసాగుతున్నాయని, సోమవారం నుండి విద్యుత్ లైట్లను, తగినంత సిబ్బందిని ఏర్పాటు చేసి రాత్రి వేళలోనూ పూడికతీత మట్టి తరలింపు ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య మంత్రికి వివరించారు. అదేవిధంగా పూడిక మట్టిని తీసుకుని వెళ్లి వచ్చే వాహనాలకు రెండు వైపులా అంతర్గత రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు ఉన్న మార్గం ద్వారా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు



ఎదురవుతున్న దృష్ట్యా మరో మార్గాన్ని సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. చెరువు పూడికతీత పనులు, అందుకు సంబంధించిన ఏర్పాట్లను సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్ మంత్రికి వివరించారు. అదేవిధంగా జూ పార్క్ వైపు నుండి వచ్చే మురుగునీరును భద్రకాళి చెరువులో చేరకుండా ప్రణాళికను రూపొందిస్తే బాగుంటుందని కుడా ఛైర్మన్ వెంకట్రాంరెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ చెరువులోకి మురుగు నీరు చేరకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బయటికి వెళ్లేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం నాటికి చెరువు పూడికతీత పనులు పూర్తయ్యే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. చెరువు పూడికతీయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కుడా పీవో అజిత్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో సమీక్ష

**అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పొలిటికల్ పార్టీ ప్రతినిధుల తో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు నియోజక వర్గాల వారీగా ఎలక్టోరల్ డ్రాఫ్ట్ మొత్తం ఓటర్లు 508379, కాగా అందులో ఆడిషన్స్ 5485 డెలిశాన్స్ 866 ఉన్నాయని ఫైనల్ ఎలెక్టోరల్ ఓటర్లు 508379 ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్ అనేది నిరంతర ప్రక్రియ అని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఫామ్ 6 ద్వారా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఫామ్ 7 ద్వారా ప్రస్తుతమున్న ఓటరు జాబితాలో ప్రతిపాదిత పేరును చేర్చడం మరియు తొలగించడం కొరకు అభ్యంతరాలకు సంబంధించిన వివరాలను పొందుపరిచి నట్లుయితే వారిని పేరును ఓటరు లిస్ట్ నుండి తొలగించడం జరుగుతుందని ఆయన అన్నారు. పొలిటికల్ పార్టీల ప్రతినిధుల ఈ సందర్భంగా వారి సమస్యలను అదనపు కలెక్టర్ కు తెలియజేయడమైనది. ఓటరు కుటుంబ సభ్యులు ఇంటి కోడలు కావచ్చు, లేదా 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు వారి కుటుంబ సభ్యుల బూతులలోని వారి ఓటును కలిగి ఉండాలని ప్రస్తుతం అలా జరగకుండా వేర్వేరు బూతులలో వారి పేర్లు నమోదు అవుతున్నాయని ఇట్టి విషయాన్ని ప్రత్యేక చొరవ తీసుకొని కుటుంబ సభ్యుల ఓట్లు ఒకే పోలింగ్ బూతులు ఉండేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, ఇ వి శ్రీనివాస్ రావు, ఎండి. మెహల్ భారతీయ జనతా పార్టీ రావు అమరేందర్ రెడ్డి, సిపిఐ జి. ప్రభాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ కే శ్యామ్, వైఎస్ఆర్సిపి రజినీకాంత్ బహుజన సమాజ్ పార్టీ ఎం మనీ, భారత రాష్ట్ర సమితి( బిఆర్ఎస్) బి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దామెర చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేస్తాము

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

దామెర చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేస్తానని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు టి యు ఎఫ్ఐడిసి, మున్సిపాలిటీ, ఇరిగేషన్ శాఖ అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ వెజిటేబుల్ మార్కెట్ ను పరిశీలించారు. దామెర చెరువు ప్రాంతాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం స్వయానా బైక్ నడుపుతూ దామెర చెరువు కట్ట, తదితర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దామెర చెరువు ప్రాంతాన్ని మినీ ట్యాంక్ బండగా త్వరలో ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ కు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. దామర బండ్ ప్రాంగణంలో గ్రీనరీ, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, సైకిల్ ట్రాక్,ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, స్పోర్ట్స్, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ను అమలు చేయబోతున్నాం అన్నారు. నియోజకవర్గంలోని యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు పొందాలన్నారు.కన్సల్టెన్సీ ద్వారా పరకాల పట్టణ అభివృద్ధికి డిపిఆర్ ను తయారు చేశామని, దానికి అనుగుణంగా పనులను చేపడుతున్నామని అన్నారు. వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా తగుచర్యలు చేపడుతున్నామన్నారు. ఇంటిగ్రేటెడ్ వెజిటేబుల్ మార్కెట్ ప్రాంతాన్ని స్పోర్ట్స్ స్టేడియం లా మార్చుతామని అన్నారు. దీనికి సంబంధించిన విధివిధానాలను రూపొందించాలని అధికారులకు తెలియజేశారు. ఈ స్పోర్ట్స్ స్టేడియంలో ఇండోర్ స్టేడియం, ఫుట్ బాల్,స్విమ్మింగ్ పూల్, తదితర వాటిని ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు.

# గురుకుల హాస్టల్లో ఫుడ్ పాయిజన్

**నిజామాబాద్ జిల్లాలోని గురుకుల హాస్టల్లో ఫుడ్ పాయిజన్, 23 మంది విద్యార్థులకు అస్వస్థత**

నిజామాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్



వర్ని మండలం కోటయ్య క్యాంపస్ లోని ఎస్సీ సంక్షేమ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ కావడంతో 23 మంది విద్యార్దులు అస్వస్థతకు గురయ్యారు. బుధవారం ఉదయం హాస్టల్లో పప్పు అన్నం తిన్న విద్యార్దులు, ఉదయం 11 గంటలకు వాంతులు చేసుకున్నారు, వెంటనే వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీలో గురుకులాల పిల్లలను అద్భుతంగా చూసుకుంటున్నామని చెప్పిన మాటలు అన్నీ ఉత్తి మాటలే అని, క్షేత్ర స్థాయిలో పరిస్థితి దారుణంగా ఉందని విద్యార్థుల తల్లితండ్రులు విమర్శిస్తున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# భద్రకాళి చెరువు పూడికతీత పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

భద్రకాళి చెరువులో కొనసాగుతున్న పూడికతీత పనులను సంబంధిత శాఖల అధికారులతో కలిసి హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గురువారం కలిసి పరిశీలించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిలతో కలిసి పూడికతీత పనుల పురోగతి గురించి సాగునీటిపారుదల శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ శంకర్ లను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జరిగిన పూడికతీత గురించిన వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పూడికతీత పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. మట్టి తరలించేందుకు చెరువు మార్గంలో వీలైనన్ని అంతర్గత దారులు మరిన్ని ఉండేలా చర్యలు చేపట్టి త్వరగా ఎక్కువ సంఖ్యలో వాహనాల ద్వారా మట్టి తరలింపును చేయించాలన్నారు. ఏవైన ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో భద్రకాళి చెరువు పూడికతీత పనులు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో నిర్వర్తించాల్సిన బాధ్యతలపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సాగునీటిపారుదల శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ శంకర్ మాట్లాడుతూ పూడికతీత మట్టిని తరలించేందుకు వెహికల్ పాసులు జారీ చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్రవేశం, వెలుపలికి వెళ్లే మరో దారిని ఏర్పాటు చేస్తే ఇబ్బందులు ఉండవని అన్నారు. రాత్రి వేళలో మట్టిని తరలించేందుకు అదనపు సిబ్బందిని పర్యవేక్షించేందుకు కేటాయించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పూడికతీత మట్టిని తరలించేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అంతర్గత రహదారిని ఒక్కరోజు లోనే పూర్తయ్యే విధంగా అధికారులను ఆదేశించారు. సిబ్బంది పర్యవేక్షణ కోసం రెండు రోజుల్లో పెద్ద కంటైనర్ ఏర్పాటు తాగునీరు, కుర్చీలు సమకూర్చాలని పేర్కొన్నారు. విడతల వారీగా విధులు నిర్వర్తించేందుకు అక్కడ తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. కౌంటర్లను ఏర్పాటుచేసి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. రాత్రివేళ విధులు నిర్వర్తించేందుకు అదనపు సిబ్బంది నియమించాలన్నారు. రెండు నీటి ట్యాంకర్లను అందుబాటులో ఉంచాలన్నారు. వీలైనన్ని విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. మట్టి తరలింపునకు ఒకే వైపు కాకుండా మరో మార్గం ద్వారాతరలించేందుకు ప్రత్యామ్నాయ రోడ్డును సిద్ధం చేయాలన్నారు. సోమవారం నుండి రాత్రి వేళల్లోనూ మట్టిని తరలించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. టెండర్ దారులు ఎంత త్వరగా మట్టిని తరలిస్తే అంత మంచిదని అన్నారు. అధికారులు, టెండర్ దారులు సమన్వయంతో త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న టెండర్ దారులతో మట్టి తరలింపునకు సంబంధించి కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హన్మకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఏసీపీలు దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగబాబు, ఎంవీఐ వేణుగోపాల్, భద్రకాళి చెరువు పూడికతీత మట్టి టెండర్ దారులు పాల్గొన్నారు.

# కేయూ విసికి వినతి పత్రం అందజేత

**కామన్ మెస్ భోజనం నాణ్యత లేదు, భోజనంలో పురుగులు, ప్లాస్టిక్ కవర్లు రావడం జరుగుతుంది. హాస్టల్స్ లో ఫ్యాన్స్ ట్యూబ్లైట్స్ స్విచ్ బోర్డ్ ల సమస్య బాత్రూమ్స్, టాయిలెట్స్ అపరిశుదంగా ఉన్నాయి వాటర్ లీకేజ్ అవడం వలన నీరు గదులలోకి వస్తున్నాయి గదులలో విద్యార్థులకు తగినన్ని బెడ్ కాట్స్ కూడా అందుబాటులో లేవు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ విశ్వవిద్యాలయ శాఖ ఆధ్వర్యంలో కేయూ వైస్ చాన్సలర్ కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్షుడు మెరుగు సాయికుమార్ మాట్లాడుతూ యూనివర్సిటీ కామన్ మెస్ లో భోజనం నాణ్యత లేదు తినే భోజనంలో ప్లాస్టిక్ కవర్స్, పురుగులు రావడం జరుగుతుంది. ఇలాంటి భోజనాలు తిని విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు. వర్కర్స్ సరిపడ లేనందువలన విద్యార్థులకు ఉదయం టిఫిన్ అందించలేకపోతున్నారు. చాలామంది విద్యార్థులు ఆ పూటకి పస్తులు ఉండడం జరుగుతుంది. విద్యార్థులకు సరిపడ భోజనం అందడం లేదు నాణ్యమైన భోజనం అందించాలి. ఇది వేసవికాలం కావడం వలన ఎండలు బాగా మండుతున్నవి గదులలో ఫ్యామిలీ లేకపోవడం వలన విద్యార్థులు అవస్థ పడుతున్నారు. కొన్ని గదులలో ఫ్యాన్లు రిపేరుకున్న మరికొన్ని గదులలో మొత్తానికి ఫ్యాన్ లేకపోవడం, ట్యూబ్ లైట్లు స్విచ్ బోర్డ్ పనిచేయకపోవడం వలన విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. హాస్టల్స్ లో కొన్ని గదులలో బెడ్స్ ఉన్నవి మరికొన్ని గదులలో మొత్తానికి లేనందున విద్యార్థులు నేల పైన పడుకుంటున్నారు. గదులలో తగినన్ని బెడ్స్ లేనందున కొందరు విద్యార్థులు బెడ్స్ పైన మరి కొందరు విద్యార్థులు నేల పైన పడుకుని ఇబ్బంది పడుతున్నారు. కావున గదులలోని విద్యార్థులకు సరిపడా బెడ్స్ కేటాయించాలి. బాత్రూంలో వాటర్ లీకేజ్ వలన వస్తున్న మురికి నీరు నిలువ నిలవడం వలన దుర్వాసన రావడం జరుగుతుంది. దోమల పెరుగుదల ఎక్కువ అవుతుంది అలాగే టాయిలెట్స్ కూడా పరిశుభ్రంగా లేవు వాటి నుంచి దుర్వాసన గదులలోకి రావడం వలన విద్యార్థులు అవస్థ పడుతున్నారు. విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు. వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలి లేనిచో విద్యార్థులతో నిర్మించే ఉద్యమ పరివసనాలకు యూనివర్సిటీ యజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ సెక్రటరీ చింతకాయల శివ, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పసుపులేటి పూజ, ఉబ్బాటి హరికృష్ణ, సంయుక్త, అభినయ్, విష్ణువర్ధన్, తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 94వ వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి

**ఏఐవైఎఫ్ రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షుడు, డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ,**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**




భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్)రాష్ట్ర అధ్యక్షుడు, డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రికను ఎల్బీ నగర్ వరంగల్ లో ఆయనే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ, మాట్లాడుతూ భగత్ సింగ్ జీవితం భారత దేశ యువతకు స్ఫూర్తిదాయకమని, అటువంటి మహనీయుని త్యాగాలను నేటి సమాజానికి తెలపాల్సిన భాద్యత పాలకులదేనని వారు ఉద్ఘాటించారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయనే డిమాండ్ చేశారు. భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించాలని ఆయనే డిమాండ్ చేశారు. ప్రజల ఐక్యతను చీల్చే మతోన్మాద రాజకీయాలు నేడు దేశంలో విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని, స్వాతంత్ర్య ఉద్యమ కాలంలోనైనా.... నేటి కాలంలోనైనా అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చి దోపిడీదారులకు ఉపకరించే, దేశ ద్రోహ కర్తవ్యాన్నే మతోన్మాద శక్తులు నెరవేరుస్తున్నాయని ధ్వజమెత్తారు. దేశ స్వాతంత్ర్య సముపార్జన ధ్యేయంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్ సింగ్ స్వాతంత్ర్య అనంతరం కుల, మతాలకు అతీతంగా ధనిక, పేద తారతమ్యాలు లేని, అవినీతి రహిత సమసమాజ స్థాపన కలలు కన్నాడన్నారు. మతోన్మాద ముక్త భారతం సాదించడానికి భగత్ ఆలోచనలు, ఆయన చూపిన కార్యాచరణ, మనకు తరగని స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. ఇనుప కండరాలు, ఉక్కునరాలు గల యువత దేశానికి అవసరం అని ప్రభోదించి సూక్తిగా నిలిచి ఆత్మ విశ్వాసంకు మించిన ఆయుధం లేదని చాటి చెప్పిన భగత్ సింగ్ ప్రేరణతో, యువజనులతో మమేకమై ఉత్తేజ, ఉద్వేగభరితమైన ఉద్యమాలు సాగిస్తూ ఏ ఐ వై ఎఫ్ యవజనుల గుండెల్లో నిలిచిందన్నారు. సామాజిక, న్యాయం, లౌకిక వాదన పరిరక్షణ, శాస్త్రీయ సోషలిజం, తీవ్రవాదానికి వ్యతిరేకంగా శాంతి స్థాపన కోసం, అశ్లీల సాహిత్యం, అశ్లీల సినిమాల నిషేధం కోసం, దేశాన్ని చీల్చడానికి కుట్రలు చేసే వచ్చిన్నకర శక్తులకు వ్యతిరేకంగా, దేశ ఐక్యత, సమైక్యత కోసం (ఏఐవైఎఫ్) కృషిచేస్తున్నదన్నారు. ఇంతటి పోరాట చరిత్ర కలిగిన (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ 94వ వర్ధంతిని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా క్రీడోత్సవాలు,డ్రగ్స్, మత్తు పదార్థాల వ్యతిరేక కాంపెయిన్,యువకవి గాయకుల సమ్మేళనం,రక్తదాన శిబిరాలు,సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాస రచన, చిత్రలేఖన పోటీలు, సదస్సులు, ర్యాలీలు, కాగడాల ప్రదర్శన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయనే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి మస్కా సుధీర్, అహ్మద్ అజ్జు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన స్టేషన్ ఘన్ పూర్ సబ్ రిజిస్ట్రార్ రామకృష్ణ



**జనగామ జిల్లా జై భీమ్ న్యూస్**

ఏసీబీ ట్రాప్‌లో స్టేషన్ ఘన్ పూర్ సబ్ రిజిస్ట్రార్ రామకృష్ణ.. ఇంటి రిజిస్ట్రేషన్ కోసం రూ.22 వేలు డిమాండ్.. తన ప్రైవేట్ అసిస్టెంట్ ద్వారా 20 వేలు తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు. సబ్ రిజిస్టర్ పర్వతం రామకృష్ణతో సహా ప్రైవేట్ అసిస్టెంట్ రమేష్ ను కోర్టులో హాజరుపరచనున్న ఎసిబి అధికారులు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు

**చింతల రాజు ముదిరాజ్ మునుగోడు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్**

**చౌటుప్పల్ జై భీమ్ న్యూస్:-**



చౌటుప్పల్ మండలం మల్కాపురం పరిధిలోని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన మునుగోడు నియోజవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల రాజు ముదిరాజ్. ఆయన మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి వస్తే మునుగోడు ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో శామకూర మధు కేతరాజు శ్రీకాంత్ బొల్లమోని శ్రీకాంత్ బొల్లమోని నరేందర్ ముఖేష్ సాయి కృషి తదితరులు పాల్గొన్నారు.

# కేయూ టెక్నికల్ ఎన్నికల ఫలితాలు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



కాకతీయ విశ్వవిద్యాలయం టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. డాక్టర్ పుల్ల శ్రీనివాస్ అధ్యక్షుడు, ఎన్. రాము జనరల్ సెక్రటరీ, మెట్టు రవి వైస్ ప్రెసిడెంట్, వై. రవికుమార్ జాయింట్ సెక్రటరీ (ఆర్గనైజేషన్), వై. బాబు జాయింట్ సెక్రటరీ (రిక్రియేషన్), వి. ప్రేమసాగర్ కోశాధికారి, డాక్టర్ పుల్ల శ్రీనివాస్ హాట్రిక్ మూడోవ సారి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువు అభినందనలు తెలియజేశారు.

# జాతీయ సదస్సుకు హాజరైన గజ్జి దయాకర్



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

రాజ్యాంగ మైళ్ళురాళ్లు సమస్యలు, పరిష్కారాలు అనే అంశంపై కాకతీయ యూనివర్సిటీ ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ రాజమణి అధ్యక్షతన యూనివర్సిటీ వేదికగా సెనెట్ హాల్ లో జరిగిన జాతీయ సదస్సులో ప్రముఖ సామాజికవేత్త గజ్జి దయాకర్ పాల్గొని స్వతంత్ర న్యాయ వ్యవస్థ, న్యాయపరమైన క్రియాశీలత, జవాబుదారీతనం అంశంపై పరిశోధన పత్రాన్ని అందజేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.ఎస్ మూర్తి,జస్టిస్ పి చంద్రయ్యలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా గజ్జి దయాకర్ మాట్లాడుతు జాతీయ సదస్సులో పాల్గొని తన పరిశోధన పత్రం అందజేయడం గర్వంగా ఉందన్నారు. అందుకుగాను జస్టిస్ పిఎస్ మూర్తి చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకోవడం స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ రాంచంద్రం, ప్రముఖ సామాజికవేత్త ప్రొఫెసర్ హరగోపాల్, విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, యుజిసి కోఆర్డినేటర్ మల్లికార్జున్ రెడ్డి, విశ్వవిద్యాలయ లా కళాశాల ప్రిన్సిపల్ సుదర్శన్ వివిధ విభాగాల ఆచార్యులు, విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రూబీ జస్ట్ ప్రతిరూపం మహిళా ఇంజినీరింగ్ కళాశాల

## కెయూ మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న రూబీ జస్ట్ -2025 ఉత్సవాల ప్రారంభ సమావేశం








**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:–**

కాకతీయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో గురువారం ప్రారంభించబడిన మహిళా ఇంజనీరింగ్ కాలేజ్ రూబీ జస్ట్ 2025 కార్యక్రమం అంగరంగ వైభవంగా ఆరంభమైంది. ఉత్సవ సమావేశంలో కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం కళాశాల వైస్ ప్రిన్సిపల్ సహచార్యుడు వేణుగోపాల్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఉత్సవాల ప్రారంభ సమావేశంలో–

రిజిస్ట్రార్, సైకాలజీ ప్రొఫెసర్ రామచంద్రం.

మహిళ ఇంజనీరింగ్ కళాశాల కాకతీయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రూబీ జస్ట్ ఉత్సవాల ప్రారంభ సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్, సైకాలజీ ప్రొఫెసర్ రామచంద్రం మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీలను ఉద్దేశించి మాట్లాడుతూ

1. ఈ కాలేజీ ప్రారంభం నుండి నేటి వరకు కళాశాల అభివృద్ధిలో భాగస్వామి ఉన్నాయి ముందుకు నడిపిస్తున్నందుకు కృతజ్ఞుడను

2. ఈ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీలు అత్యధికంగా ప్రాంగణ నియమకాల్లో గెలుపొంది కళాశాలకే కాదు యూనివర్సిటీకి ఒక గొప్ప పేర్లు తీసుకొచ్చారు

3. మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభించక ముందు ఎస్డీ.ఎల్.సి.ఈ ప్రాంగణంలో అనుకున్నంత మేర విద్యార్థినీ విద్యార్థులు లేక బోసిపోయి ఉండేది.. మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభించిన నాటి నుండి విద్యార్థినీలతో రోజు ఒక పండగ వాతావరణం జరిగినట్లుగా చాలా అందంగా ఉన్నట్లు తోస్తుంది...

4. విద్యార్థినీలు కేవలం చదువువడంలోనే సమయాన్ని కేటాయించకుండా ఎక్స్ట్రా కో కర్రీ కూలర్ యాక్టివిటీస్ లో పాల్గొని మీ నైపుణ్యాలకు పదును పెట్టుకోవాలి..

5. ఇలా వివిధ రకాలైన కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల సమాజంలో ఉన్న రుగ్మతలను ఉదాహరణకు కొంతవరకు రేపులు హత్యలు తదితరాలు తగ్గించగలుగుతారు....

6. ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఒక అక్కగా ఒక చెల్లెలుగా మీ తమ్ముళ్లకు లేదా అన్నలకు అమ్మాయిలతో ఎలా ప్రవర్తించాలో ఎలా ప్రవర్తించకూడదో తారతమ్యం చెప్పగలిగితే అలాంటి సమస్యలు సమాజంలో జరగకుండా ఆపగలుగుతాం...

7. ఒక తల్లి, తండ్రిగా ఉన్నప్పుడు అమ్మాయి బయటికి వెళ్లేటప్పుడు జాగ్రత్త అనుడు కాకుండా అబ్బాయి బయటికి వెళ్లేటప్పుడు నీవు చేసే ప్రతి పనిలో చాలా జాగ్రత్త వహిస్తూ సత్ప్రవర్తన కలిగి ఉండు రా అని చెప్పగలిగితే సమస్య ఉత్పన్నం కాదు...

8. అమ్మాయిలను జాగ్రత్తగా రండి అని చెప్పడం కాదు అబ్బాయిలను జాగ్రత్తగా వెళ్లి రండి అని చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది...

9. బయట ఉన్న వాళ్లంతా మీ చెల్లెలు అక్కలాంటి వారే మరియు అమ్మలాంటి వారే మీ ఇంట్లో ఉన్న చెల్లెల్లను అక్కను అమ్మను ఏ రకంగా చూస్తున్నారు బయటికి అమ్మాయిలను కూడా అదే రకంగా చూడాలని మీ అన్నలకు తమ్ముళ్లకు మీరు గుర్తు చేయగలిగితే ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కావు అని తెలియజేస్తున్నా

10. అట్లాగే అమ్మాయిలను జాగ్రత్తగా ఉండాలని పదేపదే శిక్షణ ఇవ్వడం కాకుండా ఇంట్లోనే ప్రతి అబ్బాయికి మంచికి చెడుకి తారతమ్యం తెలిపి అమ్మాయిల పట్ల సమాజం పట్ల జాగ్రత్తగా ఉండాలని ఉద్బోధించగలిగితే సమాజంలో మార్పు వస్తుంది

11. మహిళలు అన్ని రంగాల్లో అద్వితీయంగా రాణిస్తున్నారు.. అన్ని రంగాల్లో అద్వితీయంగా పాలు పంచుకుంటున్న మీరు చిన్న చిన్న సమస్యలు వస్తే కృంగి పోకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నాను

12. మిమ్మల్ని మీ నడవడిని సరి చేసే ఉద్దేశంలో మీ తల్లిదండ్రులు, అధ్యాపకులు మిమ్మల్ని మందలించారని మానసిక వెనుకబాటులోను కాకుండా వారు చెప్పిన మంచి నడవడిని అనుసరిస్తూ మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి..

13. విశ్వాంతరంలోకి వెళ్లి తొంబై రోజులు గడిపి అత్యున్నత ఆత్మవిశ్వాసంతో ధైర్యంతో తిరిగి వచ్చిన సునీత విలియమ్స్ ధైర్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని అందిపుచ్చుకొని మీ చదువులో రాణించాలని కోరుతున్నాను

14. తల్లిదండ్రులకు వారి అబ్బాయిల పైన కన్నా అమ్మాయిలపైనే కొంత ఎక్కువ ప్రేమ ఉంటుంది అమ్మాయిలు వారి ప్రేమను అందిపుచ్చుకొని జీవితంలో అభివృద్ధి పథంలోకి రావాలని కోరుతున్నాను...

15. అంతేకాకుండా మిమ్మల్ని చదువులో ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, ఆత్మీయులకు, విద్యాబుద్ధులు చెప్పిన టీచర్లకు, మీరు చదివిన విద్యాసంస్థలకు మరియు మన దేశానికి మంచి పేరు తేవాలని కోరుకుంటున్నాను..

రూబీ జస్ట్–2025 ఉత్సవాల ప్రారంభ సమావేశం సందర్భంగా సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్

**సహ ఆచార్యుడు వేణుగోపాల్ రెడ్డి.**

ఆర్గనైజర్స్ను ఉద్దేశించి మాట్లాడుతూ..."ఉత్సవాలు ఆర్గనైజర్స్ గా ఉన్న విద్యార్థినిలు ఉత్సవాలను విజయపతంలో నడిపించే ఒక గొప్ప ప్రణాళికను కలిగి ఉన్నారు. మీరు ప్రణాళికలు ఎలా రూపొందించగలుగుతున్నారో అంతే వేగంతో వాటిని ఎలా సాధించుకోవాలనే ఆలోచనలో కూడా మీరు విజయం సాధిస్తారని నేను ఆశిస్తున్నాను"రూబీ జెస్ట్ -2025 ఉత్సవాలకు కన్వీనర్ గా వ్యవహరిస్తున్న మహిళా ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుడు.

**సాయి తరుణ్ మాట్లాడుతూ..**

రూబీ జస్ట్ ఉత్సవాల్లో భాగంగా టెక్నికల్ ఫేస్ అండ్ కల్చరల్ ఫెస్ట్ లలో నిర్వహిస్తున్న వివిధ రకాల కార్యక్రమాల గురించి వివరించారు. ఈ ఉత్సవాల ద్వారా "క్లాస్రూమ్ టీచింగ్ లో వివిధ సాంకేతిక అంశాల ద్వారా నేర్చుకున్న విషయాలతో విద్యార్థినీలు రూపొందించిన టెక్నికల్ ఎగ్జిబిట్ల ప్రదర్శనలు ఉత్సవం (టెక్నికల్ ఫెస్ట్) తర్వాత సాంస్కృతిక ఉత్సవం భాగమై ఉన్నాయని" అన్నారు. అంతే కాకుండా "ఈ

కార్యక్రమాల్లో ప్రతి ఒక్క విద్యార్థిని బాధ్యతగా పాల్గొని రుబిజస్ట్ -2025 ఉత్సవాలను విజయపథంలో నడిపిస్తారని ఆశిస్తున్నాను".

1. ప్రాజెక్ట్ ఎక్సపో
ఫాకల్టీ కోఆర్డినేటర్స్
ఎం సురేందర్
టి వెంకటేష్
స్టూడెంట్ కోఆర్డినేటర్
డి రవి నా తేజశ్రీ

2. పిపిటి ప్రెసెంటేషన్
ఫాకల్టీ కోఆర్డినేటర్
ఎస్ సాహితీ
స్టూడెంట్ కోఆర్డినేటర్
వై యశస్విని ఎస్ సుస్మిత

3. కోడ్ రైటింగ్
ఫాకల్టీ కోఆర్డినేటర్
టి స్వప్న
స్టూడెంట్ కోఆర్డినేటర్
సిహెచ్ హరిణి
పి శ్రీలక్ష్మి

4 కోడ్ డెబగ్గింగ్
ఫాకల్టీ కోఆర్డినేటర్
కే. వాణి శ్రీ
స్టూడెంట్ కోఆర్డినేటర్
ఎండి సోఫియా
ఎం మోనాలిసా

5. క్యూరియో కప్
ఫాకల్టీ కోఆర్డినేటర్
ఏం దీప్తి
స్టూడెంట్ కోఆర్డినేటర్
ఆర్ అనూష
ఎన్ ఝాన్సీ

6. లాజికల్ పజిల్స్
ఫాకల్టీ కోఆర్డినేటర్
పి కవిత
స్టూడెంట్ కోఆర్డినేటర్
కె అంజలి
ఏం సంజన

7. టెక్నికల్ క్విజ్
ఫాకల్టీ కోఆర్డినేటర్
బి మమత
స్టూడెంట్ కోఆర్డినేటర్
డి రక్షిత
శైలజ

8. పోస్టర్ ప్రెసెంటేషన్
ఫాకల్టీ కోఆర్డినేటర్ జి. కిషన్
స్టూడెంట్ కోఆర్డినేటర్ యన్.ప్రవళిక యస్.శ్రీజ

9. ఆప్టిట్యూడ్
ఫాకల్టీ కోఆర్డినేటర్
ఏ శ్రీనివాసు
స్టూడెంట్ కోఆర్డినేటర్
సిహెచ్ శ్రీధర్
కే అంజలి

10. డిబేట్
ఫాకల్టీ కోఆర్డినేటర్
ఎస్ సాహితి
స్టూడెంట్ కోఆర్డినేటర్
బి పూజిత

11. లూడో
ఫాకల్టీ కోఆర్డినేటర్
డాక్టర్ ఎన్. వీణ
స్టూడెంట్ కోఆర్డినేటర్
ఏ నవ్య

12. ఎలక్ట్రోప్రోబు
ఫాకల్టీ కోఆర్డినేటర్
రశ్మిత
స్టూడెంట్ కోఆర్డినేటర్
పి విశ్వ శ్రీ
బి శ్రీజ

13. ఎలక్ట్రోప్లే షోకేస్
ఫాకల్టీ కోఆర్డినేటర్
ఏ శ్రీజ,
స్టూడెంట్ కోఆర్డినేటర్
ఏ ఇందు
ఆర్ శిరీష

## బీసీ బిల్లును శాసనసభలో శాసనమండలిలో ఆమోదించడం దేశ చరిత్రలో ఒక మైలురాయి

### కేయూ పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్

### సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన బీసీ విద్యార్థి సంఘం కేయూ ఇన్చార్జి అరెగటి నాగరాజు గౌడ్



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కేయూ ఇన్చార్జి అరెగంటి నాగరాజు ఆధ్వర్యంలో బీసీ బిల్లును శాసనసభలో శాసన మండలిలో ఆమోదించి పార్లమెంటుకు పంపించిన సందర్భంగా ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ చిత్రపటాలకి పాలాభిషేకం చేసిన తదనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చేసినటువంటి పాలకమండలి సభ్యులు చిర్రాజగౌడ్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కుల గణన చేపట్టి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిన మాట ప్రకారం మాట తప్పకుండా కుల గణన సర్వే చేపట్టి బిసి బిల్లును శాసనమండలిలో ప్రవేశపెట్టి ఆమోదించి బీసీలకు రాజకీయ విద్య ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి పార్లమెంట్లో కూడా చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తున్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా బీసీ అందరు కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలిచి జరగబోయేటటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలను అందర్నీ కూడా భారీ మెజార్టీతో గెలిపించుకొని ప్రభుత్వానికి అండగా నిలిచి మా బీసీల అందరం రుణం తీర్చుకుంటామని అన్నారు దేశ చరిత్రలోనే ఒక మైలురాయని ఈ రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలవబోతుందని వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం వారి సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ముందుకు పోతుందని చెప్పి ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సెల్ డైరెక్టర్ ఆకుతోట శ్రీనివాస్, రీసర్చ్ స్కాలర్స్ నిమ్మగోటి రాములు, రవి, బీసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు అజయ్ సింగ్, ప్రచార కార్యదర్శి వేణుగోపాల్ గౌడ్, జితేందర్, ముత్యాల శ్రీసాయి, నితిన్, ప్రశాంత్, మురళి, అన్వేష్, రమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువతిపై దాడి... అత్యాచార యత్నం

### ముగ్గురిపై కేసు నమోదు



**సూర్యాపేట జిల్లా జై భీమ్ న్యూస్**

హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలో యువతిపై దాడి చేసి శారీరకంగా కలవాలని బెదిరించి గాయపరిచిన ఘటన జరిగింది. ఈ కేసులో ఇద్దరు యువకులతో పాటు ఒక మహిళతో కలిపి ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి ముత్తయ్య బుధవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం హుజూర్ నగర్ పట్టణంలోని స్వామి రోజాకు బాధిత మహిళ స్నేహితురాలు అని ఆమెకు రోజా వల్ల తన స్నేహితుడు నూక తొట్టి ప్రమోద్ కుమార్ తో ఇటీవల పరిచయం ఏర్పడిందన్నారు. అలా ప్రమోద్ కుమార్ తో యువతీకి సాన్నిహిత్యం ఏర్పడిందన్నారు. ఇలా ఆమెతో స్నేహం పెంచుకొని ఈనెల7న యువతిని మధ్యాహ్న వేళ కలిసిన ప్రమోద్ కుమార్ మాట్లాడుకుందామంటూ చెప్పి అమాయకపు మాటలతో నమ్మించి పట్టణం లోని ఎస్వీ లాడ్జికి తీసుకువెళ్లి కబుర్లు చెబుతూ యువతికి మద్యం తాగించి మత్తులోకి జారుకోగానే ఆమెపై అఘాయిత్యం చేసి ఆమె నగ్నంగా ఉన్న ఫోటోలు సెల్ ఫోన్ ద్వారా చిత్రీకరించి తాను ఎప్పుడు రమ్మంటే అప్పుడు తన వద్దకు వచ్చి కలుస్తుండాలని లేకపోతే తనతో కలిసి ఉండగా తీసిన ఆమె అశ్లీలంగా ఉన్న ఫోటోలు బయట పెట్టి పరువు తీస్తానని బెదిరించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో కొన్ని రోజుల తర్వాత ఈ నెల 18న యువతి స్నేహితురాలైన స్వామి రోజా నూక తొట్టి ప్రమోద్ కుమార్ తో పాటు మరొక స్నేహితుడు లచ్చిమల్ల హరీష్ తో కలసి బాధిత యువతిని సరదాగా అలా వెళ్లొద్దామంటూ కారులో ఎక్కించుకొని పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయ ప్రాంతంలో ఉన్న నిర్మానుష్య ప్రదేశానికి తీసుకు వెళ్లారన్నారు. అక్కడ రోజా బాధిత యువతిని నూక తొట్టి ప్రమోద్, లచ్చిమల్ల హరీష్ లతో శారీరకంగా కలవాలని కోరగా అందుకు ఆమె నిరాకరించడంతో ముగ్గురు కలిసి దాడి చేసి గాయపరిచారని బాధిత యువతి ఫిర్యాదు చేయగా నిందితులైన స్వామి రోజా,నూక తొట్టి ప్రమోద్ కుమార్,లచ్చిమల్ల హరీష్ లపై కేసును నమోదు చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# పదవ తరగతి పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**గూగుల్ మీట్ ద్వారా కేంద్రాల్లో ఏర్పాట్లను చీఫ్ సూపరిన్టెండెంట్లతో లతో సమీక్షించిన కలెక్టర్**



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

శుక్రవారం నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు ప్రతిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ నుండి గూగుల్ మీట్ ద్వారా 10వ తరగతి పరీక్షల ఏర్పాట్లపై పరీక్ష కేంద్రాల సూపరింటెండెంట్ లతో జిల్లావ్యాప్తంగా ఉన్న 49 పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాల ఏర్పాటు, గుర్తించిన పరీక్షల కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ప్రత్యేక బందోబస్తు తదితర అంశాలపై సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాశాఖ జారీచేసిన నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల చుట్టూ చుట్టుప్రక్కల సిఆర్పి 144 సెక్షన్ అమలు చేయాలని, ఏరా సెంటర్లను మూసివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ చీఫ్ సూపర్డెంట్ లకు సూచించారు. పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్ అంటూ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి, విజయలక్ష్మి విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, చీఫ్ సూపరిన్నెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా సంక్షేమ అధికారి



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ గా నియమించబడిన సన్ ప్రీత్ సింగ్ ను గురువారం హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారులు జయంతి తో పాటు సఖి సెంటర్ కౌన్సిలర్, కోఆర్డినేటర్ హైమావతి, కళ్యాణి వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాద పూర్వకం కలసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమ వివరాలను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు.

# నిట్ డైరెక్టర్‌ను మర్యాదపూర్వకం కలిసిన సీపీ





**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సన్ ప్రీత్ సింగ్ కాజీపేట ఎన్.ఐ.టి డైరెక్టర్ బైద్యధర్ సుభుధి ని గురువారం నిట్ కళాశాల లో మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలను అందజేశారు. అనంతరం దేశ, విదేశాల నుండి విద్యను అభ్యసించేందుకు ఇక్కడికి వచ్చే విద్యార్థుల కోసం కల్పిస్తున్న మౌలిక సదుపాయల కల్పన, అలాగే ర్యాగింగ్ నియంత్రణకై కళాశాల పరంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలతో పాటు పోలీస్ పరంగా అందిస్తున్న సహకారంపై కూడా డైరెక్టర్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. పోలీస్ కమిషనర్ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, కాజిపేట్ ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఎస్ఐ లవణ్ కుమార్ వున్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని అర్హులైన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలి

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగ యువత కొరకు చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని అర్హులైన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు. భవాని నగర్ ఎమ్మెల్యే నివాసంలో పరకాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజీవ్ యువ వికాసం పథకంపై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన యూత్ సభ్యులకు ఎంఎల్ఏ శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి పని చేసినప్పుడే గుర్తింపు లభిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను యువత ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, అలాగే టిఆర్ఎస్ బిజెపి నాయకులు చేస్తున్న అసత్యపు ప్రచారాలను తిప్పి కొట్టాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రాష్ట్రంలో 5 లక్షల మంది యువతకు స్వయం ఉపాధి అవకాశం కల్పించబోతున్న సందర్భంగా ధన్యవాదాలు తీర్మానం తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి పరకాల నియోజకవర్గ యువత తరఫున ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అర్హులైన నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకంను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగం పొంది సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అంచలవారిగా ప్రాధన్యత క్రమంలో అమలు చేస్తున్నామని, అర్హులైన ప్రతి ఇంటికి సంక్షేమ కార్యక్రమాల రూపంలో పథకాలను అందజేస్తున్నామని, రాజీవ్ యువ వికాసం పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తామన్నారు. రాజీవ్ యువవికాసం పథకం ద్వారా 5 లక్షల మందికి రూ. 6 వేల కోట్ల రాయితీ రుణాలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ మంజూరు చేస్తుందని,ఒక్కో లబ్దిదారుడికి రూ. 4 లక్షల వరకు రుణంను మంజూరు చేస్తామని అన్నారు. 60 నుంచి 80 శాతం వరకు రాయితీతో,ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని,ఏప్రిల్ 6వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందనీ, జూన్ 2వ తేదీన రాయితీ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనుంది అని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హాయంలో ఇప్పటి వరకే 56వేల పైచిలుకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని, జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు విడుదల చేస్తున్నామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తు, ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నామన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో నియోజకవర్గంలో మెగా జాబ్ మేళాను నిర్వహించబోతున్నామని, అలాగే మహిళల సంక్షేమమే ధ్యేయంగా నియోజకవర్గంలో పాల డైరీల ఏర్పాటు కోసం ముల్కనూర్ డైరీలో ట్రైనింగ్ ఇప్పించే కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నామన్నారు.





# కాగితాల్లో అంకెలు పెంచుతూ ఖర్చులో తుంచుతారా?

**చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపులేవి?**
**అంబేద్కర్ అభయహస్తం అటుకెక్కినట్టేనా?**
**దళిత అభివృద్ధి శాఖకు మంత్రిని నియమించేదెప్పుడు**
**బడ్జెట్ పై హనుమకొండ కేవీపీఎస్ నిరసనలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

2025- 26 ఆర్థిక సంవత్సరంలో 3,04,965 కోట్ల రూపాయలతో రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ లో 40,231, 61, కోట్ల రూ. లతో ఎస్సీ, ఎస్డిఎఫ్ క్రింద కేటాయించారని కాగితాల్లో అంకెలు పెంచుతూ ఖర్చులు తుంచుతున్నారని ప్రభుత్వం ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపు జరగలేదని అంబేద్కర్ అభయహస్తానికి ఏటా 750 కోట్ల రూపాయల కేటాయిస్తామన్న వాగ్దానం నిలబెట్టుకోలేకపోయిందని బడ్జెట్ ను సవరించి దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి వారి ప్రత్యక్ష ప్రయోజనాల కోసం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. గురువారం హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కేవీపీఎస్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ నిరసనలో పాల్గొన్న కెవిపిఎస్ జిల్లా ప్రదాన కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 18 శాతం ఉన్న దళితులకు ప్రతి




ఏటా బడ్జెట్లో అంకెలు పెంచుతూ ఖర్చులు మాత్రం తుంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్ లో నూటికి 30% కూడా ఖర్చు చేయలేదన్నారు. 2023-24 బడ్జెట్లో 13,617 కోట్ల రూపాయలు ఖర్చు చేయలేదని ఆర్థిక మంత్రి శాసనసభలో ప్రకటించడం విడ్డురంగా ఉందన్నారు. కాగితాల్లో అంకెలు పెద్ద మొత్తాలలో పెంచుతున్నారని అవి ఖర్చు చేయట్లేదన్నారు. ఈ ఏడాది ఖర్చు కానీ నిధులను సబ్ ప్లాన్ చట్టం ప్రకారంగా వచ్చే ఏడాది బడ్జెట్లో ఖర్చు చేయాలన్నారు సబ్ ప్లాన్ చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని చెప్పారు. దళితుల యొక్క ఆవాసాలు విద్యా వైద్యం రహదారులు త్రాగునీరు వంటి మౌలిక ప్రత్యక్ష ప్రయోజనాలపై దృష్టి సారించలేదని చెప్పారు. రాష్ట్రంలో 64 లక్షల జనాభా కలిగిన దళితులకు కనీస ప్రాథమిక అవసరాలు తీర్చే విధంగా బడ్జెట్ ను సవరించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ఏబిసి గ్రూపులుగా విడగొట్టిన ప్రభుత్వం, పెరిగిన దళిత జనాభా దామాషా ప్రకారంగా రిజర్వేషన్లు పెంచలేదన్నారు. గత ఏడాది క్రిందట చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించిన ప్రభుత్వం ఏటా 750 కోట్ల రూపాయలు కేటాయిస్తామని 12 లక్షల రూపాయలు అంబేద్కర్ అభయహస్తం కింద కేటాయిస్తామన్న ప్రభుత్వం ఈ బడ్జెట్ లో నయా పైస కేటాయించలేదన్నారు. 2024- 25 బడ్జెట్లో 33,127 కోట్లు కేటాయించగా 9,824 కోట్లు మాత్రమే ఖర్చు చేసి సుమారు 70% నిధులు ఖర్చు చేయలేదన్నారు, ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల పై నోడల్ ఆఫీసర్ ద్వారా ఆడిట్ చేయించాలన్నారు. సబ్ ప్లాన్ నిధులలో జవాబు దారి తనాన్ని పెంపొందించాలని ఎస్సీ, ఎస్టీ శాఖల సంక్షేమ అభివృద్ధి పథకాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో దళితులందరినీ సమీకరించి ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, జిల్లా నాయకులు రేనుకుంట్ల చందర్, కోడెపాక సదానందం, దాసరి నరేష్, బొట్టు రాజేష్, బాషిపాక సురేష్, గుగ్గిళ్ళ మత్తయి తదితరులు పాల్గొన్నారు.

# తుపాకుల కాల్పులతో మరోసారి దద్దరిల్లిన దండకారణ్యం

**చత్తీస్ ఘడ్ జై భీమ్ న్యూస్**

దండకారణ్యంలో మరో సారి తుపాకి కాల్పులతో దద్దరిల్లింది, ఒకే రోజు బీజాపూర్ జిల్లా కాంకేర్ జిల్లాలో వేరు వేరు జరిగిన ఎన్కౌంటర్ లో 22 మంది మావోయిస్టులు మృతి చెందారు. అయితే ఈ ఎదురు కాల్పుల్లో ఓ జవాన్ కూడా మృతి చెందినట్లు అధికారులు తొలగించారు. సంఘటన స్థలంలో భారీగా పేలుడు పదార్థాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా రిజర్వ్ గార్డ్?కు చెందిన ఒక జవాను మృతి చెందినట్లు అధికారు లు తెలిపారు. బీజాపూర్ జిల్లా గంగలూరు ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో గురువారం ఉదయం నుండి భద్రతా బలగాలు అడవుల్లో కూంబింగ్ నిర్వహించాయి. ఈ క్రమంలో భద్రతా దళాలకు ఎదురపడిన మావోయిస్టులు కాల్పులకు తెగబడగా వారిపై భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరిపాయని అధికారులు తెలిపారు. ఎన్ కౌంటర్ ఘటనా స్థలంలో 18 మంది నక్సల్స్ మృతదేహాలతో పాటు తుపాకులు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఎదురుకాల్పులు కొనసాగు తున్నాయని, భద్రతా సిబ్బంది తిరిగి వచ్చిన తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు చెప్పారు. మావోయిస్టుల నిర్మూలన లక్ష్యంగా చత్తీస్ గఢ్ అడవుల్లో సాగుతున్న ఆపరేషన్ కగార్ తో పచ్చని గిరిజన పల్లెలు రక్తమోడు తున్నాయి.



# ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసే గోడ పత్రికను ఆవిష్కరించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం నందు వర్ధన్నపేట మండల పరిధిలోని కట్రాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సమక్షంలో ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసే గోడ పత్రికను ఆవిష్కరించిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ చోటే, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుల్ల రవి, కాజీపేట మండల అధ్యక్షులు సారంపల్లి శ్రీనివాస్, వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రకాష్, రాజు యాదవ్, తీగల సునీత గౌడ్, రషీద్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# కేయూ బ్లాక్ గ్రాంట్ అభివృద్ధి ప్రభుత్వ ఘనతే

**కేయూ విశ్వవిద్యాలయంపై అభిమానాన్ని చాటిన కాంగ్రెస్ ప్రభుత్వం**
**నాడు కాంగ్రెస్ నేడు కాంగ్రెస్ కేయూ బ్లాక్ గ్రాంట్ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం**
**కాకతీయ విశ్వవిద్యాలయం అభివృద్ధి చెందాలి సమస్యల చిక్కుముడి వలయాన్ని ఛేదిస్తున్న వీసీ ఆచార్య ప్రతాపరెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం**
**స్థానిక శాసనసభ్యుల సహకారం మరువలేనిది**
**హన్మకొండ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ వీరమల్ల రంజిత్ రెడ్డి**

**హనుమకొండ జై భీమ్ న్యూస్:-**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులలో విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూ 23,108 కోట్ల రూపాయలు కేటాయించడాన్ని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ వీరమల్ల రంజిత్ రెడ్డి సంతోషం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయానికి గతంలో కన్నా 10 కోట్ల రూపాయలు అదనంగా గ్రాంట్ పెంచుతూ 145 కోట్ల రూపాయలకు బ్లాక్ గ్రాంట్ కేటాయించడంలో కాకతీయ విశ్వవిద్యాలయ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని నిధులను మంజూరు చేయడం జరిగిందన్నాడు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వమే బ్లాక్ గ్రాంట్ పెంచి అభివృద్ధిని నిలబెట్టిందన్నాడు. కేయూ పరిపాలన అభివృద్ధిని ముందుకు నడిపించడంలో సమర్థవంతమైన అధికారులుగా కాకతీయ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య ప్రతాపరెడ్డి. రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం. కేయూ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య మనోహర్, ఇప్పటికే ఎనలేని కృషి చేస్తున్నరన్నారని అన్నాడు. కేయూకు నిధులు రావడం పట్ల మొదటినుండి ప్రభుత్వ పెద్దల వెంటబడి గ్రాంట్ పెంచడంలో కృషి చేసిన వీసి ఆచార్య ప్రతాపరెడ్డి కేయూకు నిధులు రావడానికి సంపూర్తిగా సహకరించారన్నారు. ఇప్పటికే 31 కోట్ల రూపాయలు మంజూరు చేయించిన వీసీ ఆచార్య ప్రతాపరెడ్డి ప్రస్తుతం కొనసాగుతున్న బ్లాక్ గ్రాండ్ కు 135 కోట్లకు గాను అదనంగా 10 కోట్ల రూపాయలు మంజూరు చేయిస్తూ మొత్తంగా 145 కోట్ల రూపాయలను ప్రతి సంవత్సరం కాకతీయ విశ్వవిద్యాలయానికి అందించబడే విధంగా దోహదపడ్డారన్నారు. అభివృద్ధి పనుల కోసం ప్రత్యేక నిధులను మంజూరు చేయించడంలో ఆచార్య ప్రతాపరెడ్డి తీవ్రమైన ప్రయత్నాలు చేస్తున్నారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రభుత్వ విద్యావ్యవస్థపై ఎనలేని అభిమానం ఉందని దాని రూపంలోనే నిధుల కేటాయింపులో గ్రాంట్ పెంచడం జరిగిందన్నారు. రానున్న కాలంలో విశ్వవిద్యాలయ విద్య వ్యవస్థ బలవపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం సంపూర్ణంగా సహకరించగలరని ఆశాభావం వ్యక్తపరిచారు. త్వరలో విశ్వవిద్యాలయ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు రాబోతున్నాయని దానికి కోసం ఇప్పటికే ఇరువురు శాసన సభ్యులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ అభివృద్ధి ప్రదాతగా వీసీ ప్రతాప్ రెడ్డి నిలిచిపోగలరని తన అభిప్రాయాన్ని వ్యక్తపరచాడు.



# శనివారం కర్ణాటక బంద్

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**




కర్ణాటక రాష్ట్రంలోని బెళగావిలో గతనెల కేఎస్ఆర్టీసీ బస్సు కండక్టర్ పై మరాఠీ వాళ్ళ దాడిని నిరసిస్తూ కన్నడ అనుకూల సంఘాలు ఈ నెల శనివారం రోజు రాష్ట్రవ్యాప్త బంద్ కు పిలుపునిచ్చాయి. మార్చి 22న శనివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కన్నడ కూటమి ఆధ్వర్యంలో ఈ బంద్ ను రాజధాని బెంగళూరు సహా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరిలో బెళగావిలో కె ఎస్ ఆర్ టి సి కన్నడ కండక్టర్ మరాఠీలో మాట్లాడలేదనే కారణంతో కేఎస్ఆర్టీసీ బస్సు కండక్టర్ పై మరాఠీ అనుకూల గ్రూపులు దాడి చేశారు. ఈ ఘటనకు నిరసనగా కన్నడ అనుకూల సంఘాలు సంయుక్తంగా ఈ బంద్ కు పిలుపునిచ్చాయి. మార్చి 22 శనివారం బెంగళూరులో బంద్ జరగనుంది. బంద్ కారణంగా ప్రజాసేవలపై ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా విద్యా సంస్థలు, రవాణా, ప్రజా సేవలు నిలిచిపోయే అవకాశం ఉంది. కర్ణాటక బంద్ కారణంగా మార్చి 22న రాష్ట్రవ్యాప్తంగా బస్సు సర్వీసులు అందుబాటులో ఉండవు. బంద్ పిలుపునకు కర్ణాటక రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కేఎస్ఆర్టీసీ, బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ (బీఎంటీసీ) ఉద్యోగులు సంఘీభావం తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు మూతపడతాయా లేదా అనే దానిపై అధికారిక ధృవీకరణ శుక్రవారం తెలుస్తుంది. పరీక్షల నేపథ్యంలో బంద్ తో విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది. కర్ణాటక బంద్ కు ఓలా, ఉబెర్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్, ఇతర ఆటో రిక్షా యూనియన్ల నుంచి మద్దతు లభించింది. ఈ యూనియన్లు ఈ బంద్ కు మద్దతు ఇస్తామని హామీ ఇచ్చాయి. ఇది వారి సేవలపై, ముఖ్యంగా బెంగళూరులో వారి సేవలపై ప్రభావాన్ని సూచిస్తుంది. బంద్ కు హెూటల్, సినీ పరిశ్రమ ప్రతినిధులు మద్దతు ప్రకటించారు. అయితే, బంద్ రోజు సినిమా హాళ్లను, హెూటళ్ళు, రెస్టారెంట్లను మూసేసే విషయంలో వారు స్పష్టత ఇవ్వలేదు. మిగతా రాష్ట్రాల నుంచి బెంగళూరుకు వచ్చే ప్రయాణికులు ఈ కర్ణాటక బంద్ విషయాన్ని గమనించి ప్రయాణం చేయాలని అధికారులు తెలిపారు.

# అంబేద్కర్‌కు పుష్పాంజలి ఘటించిన షెడ్యూల్డ్ కులాల సంఘం రాష్ట్ర నాయకులు

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయంలోని దూరవిద్య కేంద్రం వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అంకరణ చేసి చట్టాన్ని రాజ్యాంగబద్ధంగా షెడ్యూల్ కులాలను ఉప వర్గీకరణ చేసేందుకు వీలుగా రాసినందుకు విశ్వ రత్న బిఆర్ అంబేద్కర్ కు సంఘంరాష్ట్ర అధ్యక్షులు కొలిపాక సారయ్య దళిత రత్న. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ సాధ్యమైందని అందుకే అంబేద్కర్ను స్మరించుకోవాలని అంబేద్కర్ లేకుండా రాజ్యాంగం లేదని చట్టము లేదని రాజ్యాంగాన్ని చట్టాన్ని కాపాడాలని షెడ్యూల్డ్ కులాలలోని తెలంగాణ రాష్ట్రంలోని 59 ఉప కులాలకు న్యాయం జరిగేలా ఈ ఉప వర్గీకరణ ఎంతగానో ఉపయోగపడుతుంది విద్య ఉద్యోగ ఉపాధి రాజకీయ సామాజిక పరమైన చట్టబద్ధమైన హక్కులను కాపాడుకుంటూ సాధికారతవైపుగా పయనించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారిలో డాక్టర్ ఆరూరి సూర్యం. ప్రభాకర్. కొమురయ్యల పాల్గొన్నారు.



# చిరంజీవికి యూకె పార్లమెంట్ సన్మానం





**లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పుస్కారం అందచేత**
**చిరుకు తమ్ముడిగా పుట్టినందుకు గర్విస్తున్నా**
**అన్నయ్యకు అభిన్దనలు తెలిపిని పవన్ కళ్యాణ్**

**హైదరాబాద్,మార్చి20(జై భీమ్ న్యూస్):**

ప్రముఖ నటుడు చిరంజీవిని హౌస్ ఆఫ్ కామన్స్ యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించారు. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని ఆయనకు ప్రదానం చేశారు. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ చిరంజీవికి ఈ గౌరవం దక్కింది. యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందు మిశ్రా ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. పార్లమెంట్ సభ్యులు సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మాన్ తదితరులు పాల్గొన్నారు. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు వైరల్ అవుతున్నాయి. గతేడాది.. చిరంజీవికి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు, ఏయన్నార్ జాతీయ పురస్కారం, ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా)- 'అవుట్ స్టాండింగ్ అఛీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా' గౌరవం దక్కిన సంగతి తెలిసిందే. 156 సినిమాలు, 537 పాటలు, 24 వేల స్టెప్పులతో ప్రేక్షకులను విశేషంగా అలరించినందుకు ఆయన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావు శత వసంతాల వేడుకల్లో భాగంగా ఆ అవార్డును స్వీకరించారు. గతేడాదే.. దేశంలో రెండో అత్యున్నతమైన పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించిన విషయం తెలిసిందే. సినీ, సేవా రంగాల్లో విశేష కృషి చేసిన చిరంజీవికి జీవిత సాఫల్య పురస్కారం అందించింది. చిరుకు ఈ పురస్కారం రావడంపై పవన్‌కల్యాణ్ ఆనందం వ్యక్తంచేశారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు గర్వంగా ఉందన్నారు. ఈ పురస్కారం చిరంజీవి కీర్తిని మరింత పెంచిందన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. సాధారణ మధ్యతరగతి ఎక్సైజ్ జ్ కానిస్టేబుల్ కుమారుడిగా జీవితం మొదలుపెట్టి.. స్వశక్తితో, కళామతల్లి దీవెనలతో మెగాస్టార్‌గా ఎదిగారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అభిమానులను అలరిస్తున్నారు. ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు ఎప్పుడూ గర్వంగా ఉంది. ఆయన్ని అన్నయ్యగా కంటే తండ్రి సమానుడిగా భావిస్తాను. నేను జీవితంలో ఏం చేయాలో తెలియక, అయోమయం లో ఉన్న పరిస్థితుల్లో నాకు మార్గం చూపించిన వ్యక్తి మా అన్నయ్య. నా జీవితానికి హీరో చిరంజీవి. తన సేవాగుణంతో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. తాను ఎదగడమే కాకుండా తన కుటుంబంతో పాటు మరెంతోమంది ఎదుగుదలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సాయం చేశారు ప్రతిభ ఉంటే ఎవరైనా ఏ రంగంలోనైనా రాణించవచ్చు అనడానికి ఉదాహరణగా నిలిచారు. చిరంజీవి సమాజానికి అందించిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారం కూడా అందించింది. తనకు యూకే పార్లమెంట్ జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించిన వార్త నాకెంతో సంతోషాన్ని కలిగించింది. ఈసందర్భంగా చిరంజీవికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకొని మా అందరికీ మార్గదర్శిగా ఉండాలని కోరుకుంటు-న్నాను. ఆ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందుమిశ్రాకు ప్రత్యేక ధన్యవాదాలు' అని పవన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

# తెలంగాణ ప్రభుత్వంతో మెక్ డోనాల్డ్ కంపెనీ భారీ భాగస్వామ్య ఒప్పందం



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రఖ్యాత అమెరికన్ మల్టీనేషన్ ఫుడ్ చైన్ కంపెనీ మెక్‌డొనాల్డ్స్ కార్పొరేషన్ చైర్మన్, సీఈఓ క్రిస్ కెంజిన్స్కీతో సమావేశమయ్యారు. చర్చల అనంతరం మెక్‌డొనాల్డ్స్ సంస్థ తెలంగాణ ప్రభుత్వంతో భారీ భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది. మెక్‌డొనాల్డ్స్ పెట్టుబడుల కోసం దేశంలోని ప్రముఖ నగరాలు పోటీపడినా, హైదరాబాద్ నగరంలోని సానుకూలతలు, ఇక్కడ అందుబాటులో ఉన్న నైపుణ్యంతో కూడిన మానవ వనరులు, బహుళజాతి కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం తదితర అంశాలను ముఖ్యమంత్రి వివరించి, మెక్ డొనాల్డ్స్ సంస్థ తన గ్లోబల్ కేపబులిటీ సెంటర్ ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేలా ఒప్పించారు. గడిచిన 15 నెలల కాలంలో తెలంగాణలో చోటుచేసుకున్న అభివృద్ధి, యువతకు నైపుణ్యతలు నేర్పించడానికి ఇస్తున్న ప్రోత్సాహం, అందుకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వివరాలను ముఖ్యమంత్రి మెక్‌డొనాల్డ్స్ కంపెనీ ప్రతినిధులకు వివరించారు. మెక్‌డొనాల్డ్స్ తమ గ్లోబల్ ఆఫీసును ఏర్పాటు చేయడమే కాదు, భారత దేశ వ్యాప్తంగా ఉన్న తమ రెస్టారెంట్ ఆపరేషన్ల కోసం తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నుంచి శిక్షణ పొందినవారిని తీసుకోవాలని సీఎం సూచించారు. మెక్‌డొనాల్డ్స్ ఫుడ్ చైన్‌కు అవసరమయ్యే వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులను కూడా ఇక్కడే కొనుగోలు చేసినట్లయితే అది తెలంగాణ వ్యవసాయ అభివృద్ధికి, వ్యవసాయదారులకు లాభదాయకంగా ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. హైద్రాబాద్ నగరంలో మానవ వనరులు, జీవన ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉన్న కారణంగానే బెంగళూరును కాదని హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ కేపబులిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు సంస్థ చైర్మన్, సీఈవో క్రిస్ చెప్పారు. హైద్రాబాద్ లో ఏర్పాటయ్యే మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీసు తొలి దశలోనే 2,000 మందికి ఉద్యోగాలను కల్పిస్తుందని, భవిష్యత్తులో మరికొన్ని వేల ఉద్యోగాలకు అవకాశం ఉంటుందని క్రిస్ వివరించారు. మెక్‌డొనల్డ్స్ సంస్థకు తెలంగాణలో ప్రస్తుతం 38 ఔట్‌లెట్లు ఉండగా, రాబోయే కాలంలో ప్రతిఏటా 3 నుంచి 4 కొత్త ఔట్‌లెట్లను.. అది కూడా ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లో నెలకొప్పడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ సమావేశంలో మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ బిజినెస్ ప్రెసిడెంట్ స్కై అండర్సన్, చీఫ్ గ్లోబల్ ఇంపాక్ట్ ఆఫీసర్ జాన్ బానర్, జీబీఎస్ హెడ్ దిశాంత్ కైలా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీం కార్యదర్శి అజిత్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎల్‌ఓసి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

**రాజన్న సిరిసిల్ల జిల్లా జై భీమ్ న్యూస్**


VEMULA SRINIVASULU, LLM., MBA., O.S.D. TO CHIEF MINISTER GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.2909/CMRF-LOC/2025, Dated:20-03-2025

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R).

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R) towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:09-03-2025

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Gorre Harshith, S/O Srinivas, H.No 4-33 , Nerella, RAJANNA SIRCILLA to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.1,25,000 (Rupees One Lakh Twenty Five Thousand Only) to undergo needs staged procedures for hypospadias and prolonged intrahospital stay.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment and thereafter furnish the bills for reimbursement of actual expenditure or above assured amount, whichever is less.

With best wishes,

Yours sincerely,

( Vemula Srinivasulu )

Copy to:
SRI SRINIVAS AADI ,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP
Copy to:
Gorre Harshith,
S/O Srinivas,
H.No 4-33 , Nerella, RAJANNA SIRCILLA

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

తంగళ్లపల్లి మండలం నెరేళ్ల గ్రామానికి చెందిన గొర్రె హర్షిత్ అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు 1,25,000/- రూపాయలు మంజూరు చేపించారు. అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు, (రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు) ఆది శ్రీనివాస్ తో పాటు సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కెకె మహేందర్ రెడ్డికి, తంగాళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాలగం ప్రవీణ్ (టోనీ)కి గొర్రె హర్షిత్ వారి కుటుంబ సభ్యులతో పాటు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట

**రైతు శేఖర్ రావు సన్మానించిన మంత్రి సురేఖ, ఎమ్మెల్యే నాగరాజు**

**వరంగల్: (జై భీమ్ న్యూస్)**



రైతుల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అటవీ పర్యావరణ దేవాదాయ శాఖల మంత్రివర్యులు కొండా సురేఖ,వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని ముసలమ్మకుంట గ్రామ శివారు లో నూతన మామిడిపండ్ల మార్కెట్ ను ప్రారంభించారు. మామిడి పండ్లను ఎక్కువ ఉత్పత్తి చేస్తున్న పెద్ద ఆసామి నిమ్మానీ శేఖర్ రావును శాలువాతో మంత్రి, ఎమ్మెల్యే సత్కరించారు.పండ్ల మార్కెట్ అభివృద్ధి కోసం డిపిఆర్ తయారు చేయించి మంత్రుల సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ బొమ్మెని రవీందర్ రెడ్డి, పండ్ల మార్కెట్ అధ్యక్షుడు వెల్ది సాంబయ్య స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన - సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు....

## రాజకీయ ఒత్తిళ్లకు లొంగారు



నెట్‌ఫ్లిక్స్ ఇండియాలో పనిచేసే పైస్థాయి అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లోనయ్యారని, వారు నైతికంగా అవినీతి పరులుగా మిగిలారని దర్శకుడు అనురాగ్ కశ్యప్ విమర్శించారు. నెట్‌ఫ్లిక్స్ యూకేలో స్ట్రీమింగ్ అవుతున్న 'అడోలసెన్స్' అనే వెబ్ సిరీస్‌ను ప్రశంసిస్తూ ఇలాంటి ప్రాజెక్టులను భారత్‌లో ఆ సంస్థ తిరస్కరిస్తుండటం దారుణమని ఖండించారు. నెట్‌ఫ్లిక్స్ ఇండియా దర్శకుల సృజనాత్మక స్వేచ్ఛను అణచివేస్తోందనీ, కమర్షియల్ కంటెంట్‌ను మాత్రమే ప్రోత్సహిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహించిన 'మాక్సిమం సిటీ' వెబ్‌సిరీస్‌ను నెట్‌ఫ్లిక్స్ 2024లో రద్దుచేయగా అప్పట్లోనే ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. తాజాగా మరోసారి నెట్‌ఫ్లిక్స్ ధోరణిపై ఆగ్రహం వ్యక్తం చేశారు 'మాక్సిమం సిటీ' రద్దుకు రాజకీయ ఒత్తిళ్లే కారణమనీ, సృజనాత్మక స్వేచ్ఛపై ఆంక్షలు విధించటం దుర్మార్గమని ఖండించారు. యూకే వెబ్ సిరీస్ 'అడోలసెన్స్' ఈనెల 13 నుంచి యూకేలో చక్కగా స్ట్రీమింగ్ అవుతోందన్నారు. ఈ సిరీస్ యుక్తవయస్సు చీకటి అంశాలు, ఆన్‌లైన్ ద్వేషం, సామాజిక సమస్యలను చూపిస్తుందని వివరించారు. ఇలాంటి సాహసోపేతమైన కథను నెట్‌ఫ్లిక్స్ ఇండియా అణచివేస్తోందని విమర్శించారు.

## 'కిల్లర్ ఆర్టిస్ట్' హిట్ మూవీగా నిలుస్తుంది



"కిల్లర్ ఆర్టిస్ట్' థియేటర్లలో చూడాల్సిన సినిమా. ఓటీటీలో చూడాల్సింది కాదు. సురేష్ బొబ్బిలి తన మ్యూజిక్‌తో సినిమాకు ప్రాణం పోశాడు. ఈ సినిమా సక్సెస్‌పై నమ్మకంతో ఉన్నాం. హత్య చేయడాన్ని కళగా భావించే ఓ వ్యక్తి కథ ఇది. ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్‌తో మొదలై, రొమాంటిక్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా టర్న్ తీసుకుంటుంది. మన సమాజంలో జరుగుతున్న ఓ వాస్తవ ఘటన ఆధారంగా ఈ సినిమా కథ రాసుకున్నాం. సెన్సార్ బోర్డు సూచన మేరకు 'ఆర్టిస్ట్' టైటిల్‌ని 'కిల్లర్ ఆర్టిస్ట్'గా మార్చాం. ఆడియన్స్ సరికొత్త రొమాంటిక్ థ్రిల్లర్ సినిమాను చూస్తారు' అని కథానాయకుడు సంతోష్ కల్వచెర్ల, జేమ్స్‌వాట్ కొమ్ము అన్నారు. సంతోష్ కల్వచెర్ల, క్రిషేకా జంటగా నటించిన సినిమా 'కిల్లర్ ఆర్టిస్ట్'. రతన్‌రిషి దర్శకత్వంలో ఎస్‌జేకే ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై జేమ్స్ వాట్ కొమ్ము నిర్మించిన ఈ చిత్రం ఈనెల 21న విడుదల కానుంది. నైజాంలో ఈ సినిమాను మైత్రీమూవీ డిస్ట్రిబ్యూషన్ సంస్థ విడుదల చేస్తోంది. ప్రచార కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సంతోష్ కల్వచెర్ల, జేమ్స్‌వాట్ కొమ్ము మాట్లాడారు.

## ఆసక్తికరంగా 'లూసిఫర్ 2




మలయాళ హీరో మోహన్‌లాల్ నటించిన 'లూసిఫర్2: ఎంపురాన్' తెలుగు ట్రైలర్ ను విడుదల చేసింది. 2019లో వచ్చిన లూసిఫర్ చిత్రానికి సీక్వెల్‌గా ఈ మూవీని తెరకెక్కించారు. మోహన్‌లాల్ ను ఎలివేషన్ చేస్తూ ఉన్న ఈ ట్రైలర్ ఉంది. హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తూ కీలక పాత్రలో నటించారు. పొలిటికల్ వారసుడు కోసం జరిగే ఈ సన్నివేశాలతో ఆసక్తికరంగా ట్రైలర్ ఉంది. దీనికి దీపక్ దేవ్ ఇచ్చిన బీజీఎమ్స్ అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లింది. మార్చి 27న విడుదల కానున్న ఈ మూవీపై తెలుగులో కూడా భారీ అంచనాలు ఉన్నాయి. భారీ బడ్జెట్‌తో లైకా ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని నిర్మించగా తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని నిర్మాత దిల్‌రాజు రిలీజ్ చేస్తున్నారు. "ఎల్ 2 ఎంపురాన్'లో స్టీఫెన్ గట్టుపల్లి (ఖురేషి అబ్రమ్)గా మోహన్‌లాల్, ఆయనకు రైట్ హ్యాండ్‌లా జయేద్ మసూద్ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్నారు.




## ఆమె తీరుతో నేనెంతో స్ఫూర్తి పొందా

దర్శకధీరుడు ఎస్‌ఎస్ రాజమౌళి దర్శకత్వంలో సూపర్‌స్టార్ మహేశ్‌బాబు హీరోగా ఓ భారీ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. 'ఎస్‌ఎస్‌ఎంబి29' వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా చేస్తుంది. తాజాగా ఒడిషాలో ఈ సినిమా ఒక షెడ్యూల్ షూటింగ్ పూర్తి చేసుకుంది. షూటింగ్ తర్వాత చిత్ర యూనిట్ అక్కడ కొంతమందితో దిగి ఫోటోలు కూడా వైరల్ అయ్యాయి. అయితే ఈ షూటింగ్ పూర్తి చేసుకొని తిరిగి ఆమెరికా వెళ్తున్న ప్రియాంక చోప్రాకి ఓ ఆసక్తికర అనుభవం ఎదురైందట. సినిమా షూటింగ్ పూర్తి చేసుకొని వెళ్తున్న ఫోటోలను ప్రియాంక ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పంచుకుంది. వాటితో పాటు ఆమె ఓ వీడియో కూడా షేర్ చేసింది. ఈ వీడియోలో ఆమె ఓ మహిళను చూసి ఎంతో స్ఫూర్తి పొందానని తెలిపింది. 'విశాఖపట్నం ఎయిర్‌పోర్టు వద్ద నాకు జామపళ్లు విక్రయిస్తు ఓ మహిళ కనిపించింది. నాకు జామపళ్లు అంటే ఎంతో ఇష్టం. నేను ఆమెను ఆపి ఎంత అని అడిగితే.. రూ.150 అని చెప్పింది. నేను రూ.200 ఇచ్చి మిగిలిన డబ్బు ఉంచుకోమని చెప్పాను. ఆమెకు అదే జీవనాధారం అని నాకు తెలుసు. అయితే ఆమె అక్కడి నుంచి వెళ్లి.. కొంత సమయానికి తిరిగి వచ్చి ఇంకొన్ని పళ్లు ఇచ్చింది. ఆమె నిజమైన వర్కింగ్ ఉమెన్. సాయాన్ని ఆమె కోరుకోలేదు. అమె నా మనస్సు గెలుచుకుంది' అంటూ ప్రియాంక పేర్కొంది.



## అలరించే 'ఓ అందాల రాక్షసి'

దర్శకుడిగా, హీరోగా, సంగీత దర్శకుడిగా, కథకుడిగా షెరాజ్ మెహదీ ఇటు తెలుగు, అటు తమిళ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటూ వస్తున్నారు. షెరాజ్ మెహదీ ప్రస్తుతం తెలుగు ఆడియెన్స్ ముందుకు 'ఓ అందాల రాక్షసి' అనే చిత్రంతో హీరోగా, దర్శకుడిగా మరోసారి రాబోతున్నారు. ఈ చిత్రంలో విహాన్షి హెగ్డే, కృతి వర్మలు హీరోయిన్లుగా నటించారు. స్కై ఈజ్ ది లిమిట్ బ్యానర్ మీద సురీందర్ కౌర్ నిర్మాతగా, తేజిందర్ కౌర్ సహ నిర్మాతగా షేర్ సమర్పణలో ఈ చిత్రం రాబోతోంది. ఈనెల 21న ఈ చిత్రం రిలీజ్ అవుతుంది. ఈ క్రమంలో వైభవంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. తమ్మారెడ్డి భరద్వాజ్ మాట్లాడుతూ, 'ఉమెన్ సెంట్రిక్‌గా సాగే ఈ సినిమా కథ చాలా బాగుంది. స్క్రిప్ట్ కూడా చాలా నచ్చింది. ఇలాంటి చిన్న సినిమాలు పెద్ద విజయాన్ని సాధించాలి. భాష్యశ్రీ కథ, షెరాజ్ టేకింగ్ బావుంది. ఈనెల 21న రాబోతున్న ఈ చిత్రం పెద్ద విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. 'చిన్న చిత్రాల్లో నటించి మాలాంటి వాళ్లకు సపోర్ట్ ఇచ్చిన తమ్మారెడ్డికి థ్యాంక్స్. ఈ సినిమా థియేటర్లోకి రానంతవరకే చిన్న సినిమా. ఒకసారి మా సినిమా థియేటర్‌లోకి వచ్చాక దాని రేంజ్ ఏంటో ఆడియన్స్‌కి తెలుస్తుంది. ఓ మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా తప్పకుండా మంచి విజయం సాధిస్తుందని ఆశిస్తున్నా' అని హీరో షెరాజ్ మెహదీ చెప్పారు.



## ఆద్యంతం నవ్విస్తాం

సప్తగిరి నటించిన చిత్రం 'పెళ్లి కాని ప్రసాద్'. అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై విజన్ గ్రూప్ కె.వై. బాబు, భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మించారు. చాగంటి సినిమాటిక్ వరల్డ్ సమర్పిస్తోంది. దిల్ రాజు నేతృత్వంలోని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తోంది. ఈ సినిమా ఈనెల 21న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరో సప్తగిరి మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు. సప్తగిరి ఎక్స్‌ప్రెస్, సప్తగిరి ఎల్.ఎల్.బి, వజ్ర మకుట దర గోవిందా.. ఈ మూడు సినిమాలు కమర్షియల్ జోనర్‌లో మెప్పించే చిత్రాలు చేశాను. ప్రజలు 100% ఆదరించారు. ఫన్ జోనర్‌లో కామెడీకి మంచి స్కోప్ ఉండే ఒక క్యారెక్టర్ చేయాలనుకున్నాను. అలాంటి సమయంలో ఈ 'పెళ్లి కాని ప్రసాద్' కథ వచ్చింది. స్క్రిప్ట్ విన్నాను చాలా నచ్చింది. డైరెక్టర్ అభిలాష్ ఈ కథ చెప్పినప్పుడు చాలా నవ్వించాడు. అప్పుడే సినిమా డెఫినెట్‌గా వర్కౌట్ అవుతుందని నమ్మకం వచ్చింది. చిన్నచిన్న డౌట్స్ ఉంటే మారుతి వద్దకి, తీసుకువెళ్లి వినిపించాం. ఆయన విని చాలా బాగుందని చెప్పి, ఫస్ట్ కాపీతో రమ్మని చెప్పారు. ఫస్ట్ కాఫీ తీసుకెళ్లి ఆయనకి చూపించాం. సినిమా చూసి చాలా అప్రిషియేట్ చేశారు. సరైన దారిలో సినిమాని తీసుకెళ్లారని అభినందించారు. టైటిల్ సెలక్షన్ డైరెక్టర్‌దే. వెంకటేష్ కెరీర్‌లో ఐకానిక్ క్యారెక్టర్ 'పెళ్లి కాని ప్రసాదు'. ఈ కథకి ఈ టైటిల్ పర్ఫెక్ట్. ఆ టైటిల్ వెయిట్‌ని కాపాడేలా ఉంటుంది సినిమా. ఎంటర్టైన్మెంట్ చాలా అద్భుతంగా వర్కౌట్ అయింది. అనిల్‌కి థాంక్స్ చెప్తున్నాను. శిరీష్ ఈ సినిమా చూసి మమ్మల్ని అభినందించారు. ఈ సినిమాని ఎస్వీసిలో రిలీజ్ చేయడం మా అదృష్టంగా భావిస్తున్నాం. నా కెరీర్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా, యాక్టర్‌గా దిల్ రాజు బ్యానర్‌లోనే మొదలైంది. వాళ్ళు కంటెంట్ నచ్చితేనే సినిమాని రిలీజ్ చేస్తారు. మా సినిమాని రిలీజ్ చేయడం చాలా



సంతోషంగా ఉంది. ప్రభాస్, వెంకటేష్, దిల్ రాజు, శిరీష్, మారుతి, అనిల్ రావిపూడి అందరూ చాలా హెల్ప్ చేశారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ సినిమాతో ఆద్యంతం నవిస్తాం.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM